కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ : బుధవారం, 19 జూన్ 2024

సంపుటి: 14, సంచిక: 75, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## జగనన్న పథకాల పేరు తొలగింపు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం




## పుతిన్ కిమ్ భేటీ

గత 24 ఏళ్లలో ఇదే తొలిసారి భేటీ

సైనిక సహకారంపై ఇరువురి చర్చలు






## ఛత్తీస్‌ఘడ్ ఒప్పందంతో...

# 2,600 కోట్ల నష్టం

మూడేళ్లలో పూర్తి కావాల్సిన యాదాద్రి ప్లాంట్ తొమ్మిదేండ్లయినా పూర్తి కాలేదు

- జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్‌కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్
- భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ కేంద్రాలపై కీలక సమాచారం అందజేత
- భద్రాద్రి పవర్ ప్లాంట్ కోసం వాడిన యంత్రాలు సరైనవి కావు
- చత్తీస్ ఘఢ్ ఒప్పందం.. రెగ్యులెటరీ కమిషన్ ఒప్పదం పొందలేదు
- ఇరు రాష్ట్రాల డిస్కంలు మాత్రమే ఎంవోయు చేసుకున్నాయి
- విద్యుత్ శాఖ మాజీ అధికారి రఘు



**హైదరాబాద్ జూన్ 18(నిఘా న్యూస్):** చత్తీస్‌గఢ్‌తో విద్యుత్ ఒప్పందాల వల్ల 2,600 కోట్ల రూపాయల నష్టం జరిగిందని విద్యుత్ శాఖ మాజీ అధికారి రఘు తెలిపారు. మంగళవారం జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ ఎదుట పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చినట్టు చెప్పారు. భద్రాద్రి, యాదాద్రి విద్యుత్ కేంద్రాలపై తమ వద్ద ఉన్న సమచారాన్ని కూడా అందించామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన వీరీడియాతో మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్‌తో తొలుత వెయ్యి మెగావాట్ల సరఫరాకు ఒప్పందం జరిగితే అది సరఫరా కాలేదని తర్వాత తెలుసుకొని మరో వెయ్యి మెగావాట్లకు ఒప్పందం చేసుకున్నారని చెప్పారు. తరువాత మిగతా2లో..

## మీ ఆశలను... వమ్ము చేయను

గంగామాత దత్తత తీసుకోవడంతో మీలో ఒకడినయ్యాను

- పిఎం కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల
- 9.26 కోట్ల మంది రైతుల ఖాతాల్లో
- రెండు వేల చొప్పున 20 వేల కోట్లు జమ
- వారణాసిలో పర్యటించిన ప్రధాని మోడీ



**వారణాసి జూన్ 18(నిఘా న్యూస్):** గంగా మాత తనను దత్తత తీసుకుందని, అందుకే తాను వారణాసివాసుల్లో ఒకరిన య్యానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కాశీ ప్రజలు తనను ఎంపీగా ఎన్నుకోవడమే కాకుండా వరుసగా మూడోసారి ప్రధానిని చేశారని అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలోకి రావడం ప్రజాస్వామ్య దేశాల్లో మాత్రమే సాధ్యమన్నారు. 60 ఏళ్ల క్రితం ఇది జరిగిందని, అప్పటి నుంచి ఏ ప్రభుత్వం కూడా ఇప్పుడు సాధించిన హ్యాట్రిక్ సాధించలేదని మిగతా2లో..

## ప్రతి 35 కిలోమీటర్లకు ట్రామ సెంటర్

- వైద్య శాఖలో ప్రక్షాళన మొదలైంది
- ఒకటి రెండు ఏళ్లలో స్థిరమైన మార్పులు
- కొత్తగా 75 ట్రమా కేర్ సెంటర్లు ఏర్పాటు
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్ జూన్ 18(నిఘా న్యూస్):** వైద్య శాఖలో ప్రక్షాళన మొదలైందని, ఒకటి రెండు ఏళ్లలో స్థిరమైన మార్పులు కనిపిస్తాయ న్నారు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మీడియాతో మాట్లాడుతూ కేసీఅర్ కిట్ లో మార్పులు.. ప్రతి 35 కిలోమీటరు కి ఒక ట్రామ సెంటర్, కొత్తగా 75 ట్రమా కేర్ సెంటర్లు మిగతా2లో..

## 21 నుంచి... ఏపీ అసెంబ్లీ సమావేశాలు

- తొలిరోజు శాసనసభ్యుల ప్రమాణం
- 22న స్పీకర్ ఎంపిక నిర్వహణ




**అమరావతి జూన్18 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ శాసన సభా సమావేశాలు ఈనెల 21, 22 తేదీల్లో జరుగనున్నాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ నెల 24 నుంచి జరుగుతాయని ప్రకటించి నప్పటికీని సమావేశాల తేదీని ముందు కు జరిపారు. సమావేశాల మొదటి రోజు కొత్తగా ఎన్నికైన 175 మంది ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం, మరుసటి రోజు శాసనసభ స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరుగనుందని మిగతా2లో..



## విజయవాడలో... పవన్ క్యాంపు కార్యాలయం

- సచివాలయంలో డిప్యూటి సిఎం సందడి
- పవన్ కళ్యాణ్‌ను సాదరంగా ఆహ్వానించిన చంద్రబాబు

**అమరావతి జూన్ 18(నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. ఈ భేటీకి సచివాలయం వేదిక అయ్యింది. బుధవారం నాడు డిప్యూటీ సీఎంగా, మంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో ఇవాళ సెక్రటేరియట్‌కు వెళ్లి చాంబర్‌ను చూడటం, సంబంధిత శాఖ ఉ న్నతాధికారులను పవన్ పరిచయం చేసుకున్నారు. సుమారు గంటన్నరపాటు సెక్రటేరియట్‌లో గడిపిన సేనాని.. రెండో బ్లాక్‌లో ఉన్న తన చాంబర్‌ను నిశితంగా పరిశీలించారు. అనంతరం మొదటి బ్లాక్‌కు వెళ్లిన పవన్, సీఎం చంద్రబాబుతో భేటీ అయ్యారు. డిప్యూటీ సీఎంకు మిగతా2లో..

## కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- స్మార్ట్ సిటీ పనుల్లో అవకతవకలు
- ఎవరినీ వదిలేది లేదన్న మంత్రి పొన్నం
- కరీంనగర్ మున్సిపాలిటీ పై సమీక్షా సమావేశం




**కరీంనగర్ జూన్ 18(నిఘా న్యూస్):** బీఆర్ఎస్ నేతలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వ పెద్దలు కరీంనగర్ అభివృద్ధిని విస్మరించారని విమర్శించారు. ఇక్కడ కేబుల్ బ్రిడ్జి ఎందుకు నిర్మించారో అందరికీ తెలుసు అని వివరించారు. లండన్ అందాలని ఆగం చేశారని విరుచుకుపడ్డారు. స్మార్ట్ సిటీ పనుల్లో అవకతవకలు జరిగాయని గుర్తుచేశారు. జంక్షన్ల పేరుతో అంచనాలు పెంచారని వివరించారు. గతంలో జరిగిన తప్పుల గురించి ఆరా తీస్తున్నామని వెల్లడించారు. విజి లెన్స్ విచారణ జరుగుతోందని. నివేదిక వచ్చిన మిగతా2లో..

## బిజెపి రేసులో ఈటల

- కొత్త సారథి వేటలో బిజెపి
- తెరపైకి పలువురు నేతల పేర్లు



**హైదరాబాద్ జూన్ 18(నిఘా న్యూస్):** తెలంగాణలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించడంతో బిజెపిలో ఉత్సామం కనిపిస్తోంది. ఈ క్రమంలో తెలంగాణలో మరింతగా విస్తరించాలని చూస్తోంది. పార్టీని బలంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లేందుకు నాయకులను అన్వేషిస్తోంది. పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా మరోమారు మిగతా2లో..

## వ్యవస్థను మోసం చేసే వ్యక్తి వైద్యుడైతే..!

- ఏ తప్పు జరిగినా చర్యలు తీసుకోవాలి
- విద్యార్థుల ఆందోళనలపై స్పందించాలి
- జాతీయ పరీక్ష మండలిపై సుప్రీం ఆగ్రహం

02




## 50 ఏళ్ల నాటి సిలబస్‌తో... ఐటీఐల్లో శిక్షణ

ఐటిఐలలో ఇక ఆధునిక శిక్షణ

- ఐటిసిలుగా ఐటిఐ పేరు మార్పు
- టాటా టెక్నాలజీస్ లిమిటెడ్‌తో పదేళ్ల ఒప్పందం
- విద్యార్థులకు ఆధునిక నైపుణ్యాలను నేర్పించే లక్ష్యం
- మల్లేపల్లి ఐటిఐ అధునీకరణ కేంద్రానికి శంకుస్థాపన
- సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

**హైదరాబాద్ జూన్ 18(నిఘా న్యూస్):** ప్రస్తుతం ఐటీఐల్లో విద్యార్థులకు నేర్పించే నైపుణ్యాలు ఉపయోగం లేకుండా పోయాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయ మిగతా2లో..




## నీట్ పరీక్షల్లో తారుమారైన... 24 లక్షల విద్యార్థుల భవిష్యత్తు

- నీట్ అక్రమాలపై ప్రధాని మౌనం
- మండిపడ్డ కాంగ్రెస్ ఎంపి రాహుల్

**న్యూఢిల్లీ జూన్ 18(నిఘా న్యూస్):** దేశవ్యాప్తంగా నీట్ పరీక్షపై విద్యార్థులు, విపక్షాలు ధర్నాలు చేస్తున్నా ప్రధాని ఎందు కు స్పందించట్లేదని కాంగ్రెస్ ఎంపి రాహుల్ ప్రశ్నించారు. నీట్ పరీక్ష విషయంలో మౌనం వహిస్తున్న ప్రధానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ తమ గళాన్ని వినిపిస్తుం దన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై మిగతా2లో..



## జగనన్న పథకాల పేరు తొలగింపు

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం

**అమరావతి జూన్ 18(నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం జగన్ చేపట్టిన పథకాల పేర్లను మారుస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పలు పథకాలు పేర్లు మారాయి. ఏపీలో టీడీపీ నేతత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడింది. దీంతో గత పాలనలోని సంక్షేమ పథకాలపై ఫోకస్ పెట్టింది. మాజీ సీఎం జగన్ పేరుతో ఉన్న పథకాల పేర్లను మార్చింది ప్రస్తుత ప్రభుత్వం. వైఎస్సార్ కల్యాణ మస్తు పథకానికి చంద్రన్న పెళ్లి కానుక, జగనన్న విద్యా దీవెన పథకానికి పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్, జగనన్న వసతి దీవెన ఇకపై పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్, జగనన్న విదేశీ దీవెన పథకానికి అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, వైఎస్సార్ విద్యోన్నతి పథకానికి ఎన్టీఆర్ విద్యోన్నతి. జగనన్న సివిల్ సర్వీసెస్ పథకానికి ఇన్సెంటివ్ ఫర్ సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ అని పేర్లు మారుస్తూ ఏపీ ప్రభుత్వం జీవో జారీ చేసింది.

## ఛత్తీస్‌ఘడ్ ఒప్పందంతో... 2,600 కోట్ల నష్టం

(మొదటి పేజీ తరువాయి)

తెలుసుకొని రద్దు చేసుకోవాలని ప్రయత్నిస్తే కుదర లేదన్నారు. చత్తస్ గఢ్ ఒప్పందం రెగ్యులెటరీ కమిషన్ ఒప్పదం పొందలేదని చెప్పారు. ఇరు రాష్ట్రాల డిస్కంలు మాత్రమే ఎంవోయూ చేసుకున్నాయని చెప్పారు. బీహెచ్ఈఎల్ కాంపిటేటివ్ బిడ్డింగ్ లో 20132014 88శాతం ఉంటే తర్వాత జీరోకు పడిపోయిందని చెప్పారు. మూడేళ్లలో పూర్తి కావాల్సిన యాదాద్రి ప్లాంట్ తొమ్మిదేండ్లయినా పూర్తి కాలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై బీహెచ్ఈఎల్ సబ్ క్రిటికల్ టెక్నాలజీని రుద్దిందని చెప్పారు. భద్రాద్రి పవర్ ప్లాంట్ కోసం వాడిన యంత్రాలు సరైనవి కావదని అన్నారు. గోదావరిలో ఫ్లడ్ ఎక్కువైతే పవర్ ప్లాంట్ పై ప్రభావం పడుతుందని చెప్పారు. సాంకేతిక పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. యాదాద్రి పవర్ ప్లాంట్ వల్ల రవాణా చార్జీల భారం పడుతుందని చెప్పారు. ఈ విషయాలన్నీ కమిషన్ కు వివరించినట్టు చెప్పారు.

## 21 నుంచి... ఏపి అసెంబ్లీ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ రెండోసారి పగ్గాలు చేపట్టిన విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన అనంతరం 2014లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి పోటీ చేసి మొదటి సారి అధికారంలో రాగా 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ ఒంటిరిగా పోటీచేసి ఓడిపోయింది. వైఎస్ జగన్ నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వం 175కు 151 స్థానాలు కైవసం చేసుకుని రాష్ట్ర అసెంబ్లీలో అడుగుపెట్టింది. టీడీపీ 23 స్థానాలతో, జనసేన ఒక స్థానంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇక ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూటమి రెండో సారి పోటీ చేసి అనూహ్య ఫలితాలను సాధించింది. 164 స్థానాల్లో కూటమి గెలుపొందగా వైసీపీ 11 స్థానాలకు మాత్రమే పరిమితమై ప్రతిపక్ష హెూదాను కోల్పోయింది.

## నీట్ పరీక్షల్లో తారుమారైన... 24 లక్షల విద్యార్థుల భవిష్యత్తు

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం విమర్శలు గుప్పించారు. పరీక్ష పేపర్ లీక్ లకు వ్యతిరేకంగా బలమైన విధానాల రూపకల్పనకు పార్లమెంటు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. భాజపా ఆ కూటమి పాలిత రాష్ట్రాలైన బిహార్, గుజరాత్, హరియాణాల్లో జరిగిన అరెస్టులు పరీక్షలో అవినీతి జరిగిందని రుజువు చేస్తున్నాయని చెప్పారు. నీట్ పరీక్షలో 24లక్షల మందికి పైగా విద్యార్థుల భవిష్యత్తు తారుమారు అయినా మోదీ ఏవిరీ పట్టనట్లుగా ఎప్పటిలాగే మౌనం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భాజపా పాలిత రాష్ట్రాలు పేపర్ లీక్‌కు కేంద్రంగా మారాయని మండిపడ్డారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేపర్ లీకేజీలు కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిందన్న అంశాన్ని గుర్తు చేశారు. 2024 నీట్ పరీక్ష నిర్వహణలో ఎవరైనా 0.001 శాతం నిర్లక్ష్యం వహించినా క్షుణ్ణంగా పరిష్కరించాలని సుప్రీంకోర్టు మంగళవారం ఆదేశించింది. ఎన్‌టీఏఅల్ ఇండియా ప్రీమెడికల్ ప్రవేశ పరీక్షను నిర్వహిస్తుంది. మే 5న జరిగిన పరీక్షలో విద్యార్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కులతో సహా ఫిర్యాదుదారులు లేవనెత్తిన రెండు వేర్వేరు పిటిషన్లను ధర్మాసనం విచారించింది.

## బిజెపి రేసులో ఈటల

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాణం చేయడంతో ఆయన స్థానంలో మరొకరిని నియమించేం దుకు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా త్వరలోనే అధ్యక్ష పదవికి అభ్యర్థి ఎంపిక జరుగనుందని ప్రచారం సాగుతోంది. బిజెపి ప్రతి ఎన్నికల్లో ఓట్ల శాతంతో పాటు సీట్లను పెంచుకుంటూ రాష్ట్రంలో క్రమంగా బలపడుతోంది. రాష్ట్రంలో ప్రస్తుత అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డి, కేంద్ర కేబినెట్‌లోకి వెళ్లారు. దీంతో రాష్ట్ర పార్టీకి కొత్త అధ్యక్షుడిని ఎంపిక చేయాల్సి ఉంది. తెలంగాణ బీజేపీ శ్రేణులను నడిపించబోయే కొత్త సారథి ఎవరు రేసులో ఉన్న నేతల్లో ఎవరికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. 2028లో తెలంగాణలో అధికారం లోకి రావాలనుకుంటున్న బీజేపీ, దానిని సాధించే సత్తా ఉన్న సారథి కోసం వెదుకుతోంది. తెలంగాణలో కమల రథాన్ని ముందుకు దూకించి, అధికార పీఠం దిశగా దూసుకుపోయే సమర్థుల కోసం వేట ప్రారంభించింది. అలాగే బీజేపీ స్టేట్ చీఫ్ పోస్ట్ కోసం నేతల మధ్య పోటీ పెరిగింది. ఈ రేసులో పలువురు నేతలు పోటీ పడుతున్నారు. ప్రస్తుతానికి దక్షిణాదిలో బీజేపీ వేగంగా విస్తరిస్తున్న రాష్ట్రం తెలంగాణ. అందుకే ఈ రాష్ట్రంపై కమలం పార్టీ స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఇప్పటివరకూ తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డి కేంద్ర మంత్రివర్గంలోకి వెళ్లిపోవడంతో కొత్త అధ్యక్షుడి నియామకంతో పాటు బూత్ స్థాయిలో సంస్థాగత మార్పులకు బీజేపీ సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో అధ్యక్షుడి రేసులో అధిష్ఠానం ముందు కొన్ని పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ఈటల రాజేందర్, డీకే అరుణ రఘునందన్ రావు, ధర్మపురి అర్వింద్, రామచందర్ రావులు సహా పలువురు నేతలు రేసులో ఉన్నారు. వీళ్లలో ఎవరికి పగ్గాలు అప్పగిస్తే బాగుంటుందా అనే ఆలోచనలో కమలం పార్టీ ఉంది . మల్కాజిగిరి ఎంపీగా గెలిచిన ఈటల రాజేందర్‌కు తెలంగాణ బీజేపీ పగ్గాలు దక్కడం ఖాయమని జోరుగా ప్రచారం సాగింది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్, హుజూరాబాద్‌లో పోటీ చేసి పరాజయం పాలైన ఈటలకు మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిగా పార్టీ మరో అవకాశం ఇచ్చింది. ఎంపీగా గెలిచి ఢిల్లీ వెళ్లిన ఈటల.కేంద్ర మంత్రి పదవి సైతం ఆశించారు. కానీ అది దక్కలేదు. అయితే ఈటలకు రాష్ట్ర పార్టీ బాధ్యతలు అప్పగించబోతున్నారని కొందరు చెప్పుకుంటోంది. ఈటలకు పార్టీ పగ్గాలు అప్పగిస్తే లోకల్ బాడీ ఎన్నికలు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సత్తా చాటొచ్చని బీజేపీ అధిష్ఠానం భావిస్తోందని కూడా ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే ఆ దిశగా పార్టీ అధిష్ఠానం సంకేతాలు ఇచ్చినట్లు ఈటల వర్గీయులు చెబుతున్నారు.

## పుతిన్ కిమ్ భేటీ

**ఉత్తర కొరియా జూన్ 18(నిఘా న్యూస్):** ఉత్తర కొరియాలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ రెండు రోజులపాటు పర్యటించనున్నారు. ఈ మేరకు పుతిన్ ఉత్తర కొరియాకు మంగళవారం ప్రత్యేక విమానంలో బయలుదేరారు. అయితే ఈ దేశంలో పుతిన్ పర్యటించడం గత 24 ఏళ్లలో ఇదే తొలిసారి కావడం విశేషం. పుతిన్ మొదటిసారి ఉత్తర కొరియాకు 2000లో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా అప్పటి అధ్యక్షుడు కిమ్ తండ్రి కిమ్ జోంగ్ ఇల్‌తో సమావేశమయ్యారు. అమెరికా ఆంక్షలు, ఉక్రెయిన్‌పై రష్యా దాడులు, ఉత్తర కొరియా ప్యాంగ్యాంగ్ క్షిపణుల పరీక్షల నిర్వహిస్తున్న తరుణంలో పుతిన్ పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది. అమెరికా ఆంక్షలను ఇరు దేశాలు వేర్వేరుగా ఎదుర్కొంటున్నాయి. ఈ తరుణంలో కిమ్ ఆహ్వానం మేరకు పుతిన్ భేటీ కానున్నారు. ముఖ్యంగా ఇరు దేశాల మధ్య సైనిక సహకారం మరింత విస్తరించుకునేందుకు చర్చలు జరిగే అవకాశం ఉంది. ఒకవేళ ఇదే జరిగితే పరిస్థితి ఎలా ఉంటుందనే విషయంపై మిగతా దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఉక్రెయిన్‌పై రష్యా దాడులు చేస్తున్న తరుణంలో రష్యానుంచి ఆర్థిక సహకారంతోపాటు సాంకేతిక పరంగా సహాయం తీసుకొని అవసరమైన ఆయుధాలు, క్షిపణులను ఉత్తరకొరియా ఇచ్చే అవకాశం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# 50 ఏళ్ల నాటి సిలబస్‌తో... ఐటీఐల్లో శిక్షణ

(మొదటి పేజీ తరువాయి)

పడ్డారు. 50 ఏళ్ల నాటి నైపుణ్యాలను ఐటీఐల్లో నేర్పిస్తున్నారని, అప్ గ్రేడ్ కావాల్సిన అవసరం ఉ ందన్నారు. ఐటీఐలను ఐటీసీలుగా మారుస్తున్నామని ప్రకటించారు. ఇందుకోసం టాటా సంస్థ సహకారం తీసుకుంటున్నామని వెల్లడించారు. విద్యార్థులు, నిరుద్యోగులను నా కుటుంబ సభ్యులుగా భావిస్తున్నానని వివరించారు. తన ఆలోచనల నుంచి వచ్చిందే ఏటీసీ సెంటర్స్ అని పేర్కొన్నారు. మేం పాలకులు, వీరీరు





బానిసలు అనే ఆలోచన లేదు. మేం సేవకులం అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 40 లక్షల మంది యువతీ యువకులు ఉపాధి లేక రిక్రూట్‌మెంట్ బోర్డుల చుట్టూ తిరుగుతున్నారు. సర్టిఫికెట్ ఉంటే సరిపోదు సాంకేతిక నైపుణ్యం ఉండాలి. సాంకేతిక నైపుణ్యం ఉ ంటే ఉపాధి లభిస్తుందని విశ్వసిస్తానని అన్నారు. సర్టిఫికెట్స్ జీవన ప్రమాణాలు పెంచవు. గల్ఫ్ దేశాలకు వలసలు వెళ్లకుండా ప్రభుత్వం ఉపాధి గ్యారంటీ ఇస్తుంది. టాటా సంస్థ సహకారంతో సాంకేతిక నైపుణ్యాల కోసం రూ.2,324 కోట్లతో 65 ఐటీఐలు ఐటీసీలుగా మారుస్తున్నాం. విద్యార్థుల శిక్షణ కోసం ముందుకు వచ్చిన టాటా యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఐటీ రంగంలో ప్రపంచంలో తెలుగు వారు పోటీ పడుతున్నారు. మధ్య తరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చే విద్యార్థులకు శిక్షణ ఇప్పించి ఉపాధి కల్పించడమే మా బాధ్యతని అన్నారు. రాష్ట్రంలో గల 65 ఐటీఐలను అధునాతనంగా తీర్చిదిద్దుతాం. నైపుణ్యాలను నేర్పించి నిరుద్యోగులకు భరోసా కల్పిస్తాం. విద్యార్థిని విద్యార్థులు ఐటీఐల్లో చేరాలి. ఈ శాఖ తన వద్ద ఉంటుంది. నేనే స్వయంగా పర్యవేక్షిస్తా. ప్రతి నెలా సవిరీక్ష నిర్వహిస్తా అని' సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మల్లేపల్లి ఐటీఐ ప్రాంగణంలో ఐటీఐ స్కిల్ డెవలప్‌మెంట్ అప్ గ్రేడేషన్ ప్రాజెక్టుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు కలిసి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో టాటా టెక్నాలజీ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా యువతను తీర్చిదిద్దేందుకుగానూ ఐటీఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా (ఏటీసీ) మార్చాలని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలోని 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ లిమిటెడ్‌తో పదేళ్లకు గాను అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్టులో భాగంగా 65 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేస్తారు. ఆధునిక పరిశ్రమలకు అవసరాలకు అనుగుణంగా ఏటీసీల్లో యువతకు శిక్షణ ఇస్తారు. ఇందుకోసం ఏటీసీల్లో అధునాతన సామగ్రి, సాంకేతికత ఏర్పాటు చేస్తారు. శిక్షణ ఇచ్చేందుకు 130 మంది నిపుణులను టీటీఎల్ నియమిస్తుంది. ఏటీసీల్లో ఏటా 15,860 మందికి ఆరు రకాల దీర్ఘ కాల (లాంగ్ టర్మ్) కోర్సుల్లో, 31,200 మందికి 23 రకాల స్వల్ప కాలిక కోర్సుల్లో శిక్షణ అందిస్తారు. గత పదేళ్లలో రాష్ట్రంలోని ఐటీఐల్లో కేవలం 1.5 లక్షల మంది మాత్రమే శిక్షణ పొందారు. ఈ ఏటీసీలతో రానున్న పదేళ్లలో నాలుగు లక్షల మంది శిక్షణ పొందుతారు. ఐటీఐలను ఏటీసీలుగా మార్చే ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.2,324.21 కోట్లు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ.307.96 కోట్లు (13.26 శాతం) కాగా టీటీఎల్ వాటా రూ.2016.25 కోట్లు (86.74). ఏటీసీలు కేవలం వివిధ కోర్సుల్లో శిక్షణకే పరిమితం కాకుండా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలుగా పని చేస్తాయి. అలాగే ఈ ఏటీసీలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలతో పాటు చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు, భారీ పరిశ్రమలకు సాంకేతిక కేంద్రాలుగానూ (టెక్నాలజీ హబ్) పని చేస్తాయి. ఏటీసీల్లో వివిధ కోర్సుల్లో శిక్షణ పొందిన వారికి టీటీఎల్ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది. ఏటీసీలు భవిష్యత్తులో తమ సేవలను పాలిటెక్నిక్, ఇంజినీరింగ్ విద్యార్థులకు అందజేస్తాయని అధికారులు తెలిపారు.

# విజయవాడలో... పవన్ క్యాంపు కార్యాలయం

(మొదటి పేజీ తరువాయి)

సాదర స్వాగతం పలికిన సీఎం, ఆలింగనం చేసుకున్నారు. అనంతరం పేషీలో కూర్చొని సరదాగా ముచ్చటించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలు చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది. భేటీ కావడానికి వచ్చిన పవన్‌కు సీటులో నుంచి లేచి ఎదురెళ్లి మరీ.. ఆలింగనం చేసుకున్న సీఎం స్వాగతం పలికారు. ఈ సందర్భంగా.. సీఎం చాంబర్‌లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక చిహ్నం చూపించిన పవన్ వీరీరు ఆ గుర్తుకు హుందాతనం తెచ్చారు సార్ అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలకు చంద్రబాబు స్పందిస్తూ 'ధన్యవాదాలు పవన్' అని అన్నారు. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత తొలిభేటీ కావడంతో ఈ సందర్భంగా పలు అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. రేపు బాధ్యతలు తీసుకోనున్న విషయంపై కూడా చర్చకు వచ్చినట్లు తెలిసింది. ఈ భేటీలో పవన్‌తో పాటు మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కూడా ఉన్నారు. సచివాలయంలోకి మునుపెన్నడూ రాని పవన్ కల్యాణ్.. కూటమి ప్రభుత్వం ఏర్పడటం, డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తొలిసారి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా సచివాలయం వెళ్లే దారులు మొదలుకుని లోపలికి అడుగుపెట్టేంతవరకూ అడగడుగునా ఘన స్వాగతం పలికారు. పవన్‌కు అమరావతి రైతులు, మహిళలు అపూర్వ స్వాగతం పలికారు. దారి పొడవునా పూలాభిషేకంతో



ఆహ్వానించారు. మందడంలో చెక్కతో చేసిన నాగలిని పవన్‌కు కానుకగా రైతులు చేశారు. అనంతరం సచివాలయంకు వెళ్లిన పవన్‌కు అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన డిప్యూటీ సీఎం.. సచివాలయంలో సెకండ్ బ్లాక్‌కు వెళ్లి తన చాంబర్‌ను పరిశీలించారు. తొలుత అధికారులను పరిచయం చేసుకున్న పవన్.. ఆ తర్వాత మంత్రులు నాదెండ్ల, కందుల దుర్గేష్‌తో భేటీ అయ్యారు. అనంతరం ఈ ముగ్గురూ కలిసి సీఎం చంద్రబాబు చాంబర్‌కు వెళ్లి సమావేశమయ్యారు. మరోవైపు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కోసం విజయవాడలో క్యాంపు కార్యాలయం సిద్ధమవుతోంది. మంగళవారం ఆయన పరిశీలించి అంగీకారం తెలిపారు. ఉ దయం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయన.. నేరుగా విజయవాడలోని జలవనరులశాఖ అతిథిగృహం వద్దకు వెళ్లారు. డిప్యూటీ సీఎంకు ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఆ తర్వాత పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆర్ట్ డైరెక్టర్ ఆనంద్‌సాయితో కలిసి ఆ భవనాన్ని పవన్ పరిశీలించారు. పైఅంతస్తులో నివాసం.. కింది అంతస్తులో కార్యాలయం ఏర్పాటుచేయాలని నిర్ణయించారు. పక్కనే సమావేశమందిరం అందుబాటులో ఉండటంతో ఈ భవనంలో ఉండేందుకు పవన్ అంగీకరించినట్లు సమాచారం. అధికారులకు ఆయన కొన్ని మార్పులు సూచించారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయానికి బయల్దేరి వెళ్లారు.

## ఆర్మూర్ ఎమ్మెల్యేను కలిసిన దిగంబర్



**లోకేశ్వరం జూన్ 18 (నిఘా న్యూస్):** మండలంలోని జోహార్ పూర్ గ్రామానికి చెందిన చిరుమని కరెవ్వ హైదరాబాద్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే కాగా ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ని ఇన్ ఓసి అడగగా ఇవ్వకపోవడంతో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ని కలిసిన, ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలు విన్నవించగా స్పందించిన ఎమ్మెల్యే నిధుల నుండి ఎన్ఓసి తప్పకుండా చేయిస్తానని హామీ ఇచ్చారు ఇక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు మన ఎమ్మెల్యే పట్టించుకోకపోవడంతో ఆర్మూర్ ఎమ్మెల్యే చెంతకు చేరిన లోకేశ్వరం మండలంలోని జోహార్ పూర్ కనకాపూర్ నాయకులు

## ప్రతి 35 కిలోమీటర్లకు ట్రామ సెంటర్

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డయగ్నోస్టిక్ సెంటర్లు ప్రభుత్వ ఆస్పత్రులకు లింక్ చేసే విధంగా చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. మూడు రకాల టాస్క్ ఫోర్స్ ను ఏర్పాటు చేయబోతు న్నామని, ప్రైవేటు ఆస్పత్రుల పర్యవేక్షణ ( క్లినికల్ ఎస్టాబ్లిష్ ) అని ఆయన వ్యాఖ్యానించారు. ఫార్మా మెడికల్ కోసం (డ్రగ్స్ నియంత్రణ ) ఫుడ్ క్వాలిటీ కోసమని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక వసతుల కోసం గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రాంతాల వారీగా సర్వే చేయకుండా అవసరం లేకుండా ఇచ్చారని, మెడికల్ కాలేజీల్లో ప్రొఫెసర్లు కూడా దొరకని పరిస్థితి అని ఆయన అన్నారు. మెడికల్ ప్రొఫెషన్ స్లో గా పెరగాలన్నారు. కేసీఆరే డాక్టర్ అయ్యాడు. కేసీఆరే ఇంజనీర్ అయ్యాడని ఆయన సెటైర్లు వేశారు. కరోనా కు పారాసిటామాల్ అన్నారు. కాళేశ్వరం ఆయన్నే డిజైన్ చేశారన్నారు. హైదరాబాద్ లో 4 సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల కోసం 9 వేల కోట్ల రూపాయలు లోన్ రూపంలో తీసేసుకున్నారని, 21 అంతస్తుల నుంచి 14 అంతస్తులకు తగ్గించామన్నారు దామోదర రాజనర్సింహ వైద్య రంగంలో రెగ్యులేటరీ పవర్స్ అమలు చేద్దామన్నారు దామోదర రాజనర్సింహ. గత ప్రభుత్వ తీరుపై వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ విమర్శలు తెలిపారు. సిద్దిపేట ఆస్పత్రిపై దష్టి పెట్టి,ఉ స్మానియా ఆస్పత్రిని పట్టించుకోలేదని, పదేళ్లు పాలించి కనీసం ఉ స్మానియా ఆస్పత్రిని కొత్తగా కట్టలేదన్నారు. సిటికి పక్కనే ఉన్న మహేశ్వరంలో మెడికల్ కాలేజీ ఎందుకు ఇచ్చారో తెలియదన్నారు దామోదర రాజనర్సింహ ఇంజనీరింగ్ కాలేజీల మాదిరిగా మెడికల్ కాలేజీలు కుప్పకూలిపోయే ప్రమాదం పొంచి ఉందన్నారు.

## మీ ఆశలను... వమ్ము చేయను



(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. ఎప్పటిలాగే ప్రజల కలలు, ఆంక్షాలను పండిచేందుకు తాను రేయింబవళ్లు పనిచేస్తానని చెప్పారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా మూడోసారి వారణాసి ఎంపీగా మోదీ గెలిచిన తర్వాత తన నియోజకవర్గంలో మంగళవారం తొలిసారి పర్యటించారు. పీఎంకిసాన్ పథకం కింద 17వ విడతగా రూ.20 వేల కోట్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానమంత్రి మాట్లాడుతూ, వికసత్ భారత్‌కు రైతులు, యువత, మహిళా శక్తి, పేదలు నాలుగు కీలక స్తంభాలని, తాను ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే రైతులు, పేదల కు సంబంధించిన అంశంపైనే తొలి నిర్ణయం తీసుకున్నానని చెప్పారు. ఇటీవల ముగిసిన లోక్‌సభ ఎన్నికలను ప్రధాని ప్రశంసిస్తూ, 60 ఏళ్లలో ఒక ప్రభుత్వం వరుసగా మూడోసారి అధికారంలో రావడం ఇదే మొదటి సారని చెప్పారు. ఎన్నికల్లో 31 కోట్ల మంది మహిళా ఓటర్లు పాల్గొన్నా రు, ప్రపంచం లోనే అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్న రికార్డు ఇదని చెప్పారు. ఈ సంఖ్య దాదాపు అమెరికా జనాభాతో సమానమని అన్నారు. భారత ప్రజాజ్వామ్యం పటిష్టత యావత్ ప్రపంచాన్ని ఆకర్షిస్తోం దని తెలిపారు. ప్రజాస్వామ్య పండుగను విజయవంతం చేసిన వారణాసి ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆసాధరణ తీర్పునిచ్చారని కొనియాడారు. ప్రపంచంలోనే భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలబడేందుకు వ్యవసాయ వ్యవస్థ పాత్ర చాలా కీలకమని మోదీ అన్నారు. సదుద్దేశం, పట్టుదల, రైతుల సంక్షేమానికి పాటుపడటం ద్వారా ఇది సుసాధ్యమని చెప్పారు. గ్లోబల్ మార్కెట్‌ను కూడా దృష్టిలో ఉంచుకోవాలని, వ్యవసాయ ఎగుమతుల్లో ఎదురులేని స్థాయికి చేరుకోవాలని అన్నారు. ప్యాకేజీ ఫుడ్ గ్లోబల్ మార్కె ట్‌లో ఇండియాను తిరుగులేని స్థాయికి తీసుకువెళ్లాలని, ప్రపంచంలో ప్రతి డైనింగ్ టేబుల్ వద్దకు మన భారతీయ ఫుడ్ ప్రొడక్ట్‌ను తీసుకువెళ్లా లన్నదే తన కల అని చెప్పారు. రైతులకు వ్యవసాయంలో పెట్టుబడి సాయం అందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 'పీఎంకిసాన్ సమ్మాన్‌నిధి' 17వ విడత నిధులను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వారణాసిలో మంగళవారం నిర్వహించిన 'పీఎం కిసాన్ సమ్మాన్ సమ్మేళ న్' కార్యక్రమంలో విడుదల చేశారు. దీంతో దాదాపు 9.26 కోట్ల మంది రైతుల ఖాతాల్లో రూ.2వేలు చొప్పున రూ.20 వేల కోట్లు జమ కానున్నా యి. లోక్‌సభ ఎన్నికల్లో విజయం, ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వారణాసిలో మోదీ పర్యటించడం ఇదే తొలిసారి.

# వ్యవస్థను మోసం చేసే వ్యక్తి వైద్యుడైతే..!

**న్యూఢిల్లీ జూన్ 18(నిఘా న్యూస్):** వైద్యవిద్యా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వ హించిన నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ, అవకత వకలు జరిగాయంటూ వస్తోన్న వార్తలతో దేశవ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతున్నాయి. ఈక్రమంలో వీటిని నిర్వహిస్తోన్న జాతీయ పరీక్ష మండలిపై భారత సర్వోన్నత న్యాయ స్థానం తీవ్రంగా మండిపడింది. ఎక్కడైనా 0.001 శాతం నిర్లక్ష్యం ఉన్నా దాన్ని సకాలంలో పరిష్కరించాలని స్పష్టం చేసింది. పరీక్ష నిర్వహిస్తున్న సంస్థగా.. న్యాయంగా వ్యవహరించాలి. ఏదైనా తప్పిదం జరిగితే తప్పు జరిగిందని అంగీకరించాలి. ఈ చర్యలు తీసుకోనున్నాం అని వివరించాలి. కనీసం అదైనా మీ పనితీరుపై విశ్వాసం కలిగిస్తుందని ఎన్టీఏకు సుప్రీం ధర్మాసనం పేర్కొంది. దేశంలోనే అత్యంత కఠినమైన పరీక్షకు సిద్ధమయ్యేందుకు విద్యార్థులు పడే శ్రమను మరిచి పోకూడదని తెలిపింది. వ్యవస్థను మోసం చేసే వ్యక్తి వైద్యుడైతే సమాజానికి ఎంత హానికరమో ఆలోచించాలని వ్యాఖ్యానించింది. ఈ ఏడాది మే నెలలో నిర్వహించిన నీట్ పరీక్షను రద్దు చేయాలని దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ విక్రమనాథ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టీలతో కూడిన వెకేషన్ బెంచ్ మంగళవారం విచారణ జరిపింది. ఎన్టీఏ నుంచి సకాలంలో చర్యలు ఆశిస్తున్నామన్న ధర్మాసనం.. తదుపరి విచారణను జులై 8న చేపడతామని తెలిపింది. అంతకుముందు ఇదే అంశంపై విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం.. నీట్‌యూజీ (2024) పరీక్ష పవిత్రతకు విఘాతం కలిగిందని వ్యాఖ్యానించింది. దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఎన్‌టీఏపైనే ఉందని తెలిపింది. ప్రశ్నపత్రం లీకేజీ, ఇతరత్రా అక్రమాలు జరిగినందున ఈ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లకు సమాధానం ఇవ్వాలని కేంద్రం, ఎన్‌టీఏలను ఆదేశించింది. అయితే, ఎంబీబీఎస్, బీడీఎస్, ఇతర కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే కౌన్సెలింగ్ పక్రియను నిలిపివేసేందుకు మాత్రం నిరాకరించిన సంగతి తెలిసిందే.

# కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

వెంటనే చర్యలు తీసుకుంటామని తేల్చిచెప్పారు. స్మార్ట్ సిటీ పనుల్లో అవినీతి చేసిన ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి హెచ్చరించారు. తమ ప్రభుత్వం తీసుకునే చర్యలతో మరొకరు తప్పు చేయాలంటేనే భయపడే పరిస్థితి వస్తుందని వివరించారు. కరీంనగర్ అభివృద్ధి తమకు ముఖ్యం అని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. డెవపల్ మెంట్ విషయంలో రాజకీయాలకు తావులేదని తేల్చి చెప్పారు. కరీంనగర్ మున్సిపాలిటీ పై సవిరీక్షా సమావేశం జరిగింది.

జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ లను నివేదిక తెప్పించుకోవాలని కోరడం జరిగింది. ఇంజనీరింగ్ విభాగం ,సిఎం అసురెన్స్ ద్వారా 80 పనుల్లో జరిగినటువంటి పనులకు సంబంధించినవి ,ఇంకా ప్రారంభం కానీ పనులు ఒకటే పని కింద 37 కోట్ల ప్రతిపాదన చేసినటువంటి పనుల పై క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయి నుండి ఆబ్జర్వ్ చేయాలని చెప్పడం జరిగింది. స్మార్ట్ సిటీ లో భాగంగా అనేక అంశాలు ఉన్నాయి.పట్టణంలో 22 వైె హాట్ స్పాట్ లు ఉన్నాయి అవి ప్రజలకు తెలిసేల్ చేయాలన్నారు. టెక్నాలజీ కాంపోనెంట్ కింద 98 కోట్లతో కమాండ్ కంట్రోల్ నుండి 700 సీసీ కెమెరాలు పెట్టడం ఆడియోసౌండ్ సిస్టం టెలివిజన్ ప్రసంటేశన్ ,సెన్సిటివ్ ప్రాంతాల్లో అలారం లాంటి ఏర్పాటు కోసం కేటాయించడం జరిగింది. సాంకేతికంగా భవిష్యత్ లో ప్రజలు ఉపగించుకునే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎవరైనా పేదల భూమిని ఆక్రమించి ఉంటే స్వేచ్ఛగా పిర్యాదు చేసుకోవచ్చు అని చెప్పాం.ఇది ప్రజాస్వామిక ప్రభుత్వం అక్రమ దారులు ఎవరున్నా చర్యలు ఉంటాయి .అందులో రాజకీయ జోక్యం ఉండకుండా వాతావరణం క్రియేట్ చేశాం.దాని ఫలితాలు కూడా చూశాం.ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమించుకొని అనధికారిక అధికారిక దుర్వినియోగం ద్వారా పర్మిషన్ తీసుకుని భవనాలు నిర్మించిన వారి వివరాలు తీసుకోవాలని చెప్పాం.

రెవెన్యూ శాఖ తరుపున ఆర్డీవో ప్రభుత్వ భూముల్లో భవనాలు నిర్మించిన వారి వివరాలు తీసుకోవాలని చెప్పాం.సాంకేతికపరమైన భూమి ప్రభుత్వం అని చెప్పేలా సర్టిఫికెట్ తీసుకొని తరువాత చర్యలు తీసుకోవాలి,అనుమతులు లేని భవన నిర్మాణాల పై సమగ్ర విచారణ చేయాలని ప్రభుత్వం తరుపున జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు ఇచ్చారు. శానిటేషన్ లో వెహికిల్ మేనేజ్మెంట్ సిస్టమ్ తదితర అంశాల పై చర్చించడం జరిగింది. జిల్లా కలెక్టర్ వచ్చే వారం నుండి ప్రతి వారం ఒక విభాగం పై సవిరీక్ష జరపాలని కోరడం జరిగింది.మున్సిపల్ పనుల్లో పని చేసిన వారు ప్రాధాన్యత ప్రకారం బిల్లులు చెల్లించేలా ఫస్ట్ కం ఫస్ట్ రికార్డు ప్రకారం బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒక పద్ధతి ప్రకారం బిల్లులు కేటాయింపు జరుగుతుంది. నిరంతంగా టాస్క్ ఫోర్స్ సిస్టం ని ఏర్పాటు చేసుకొని మున్సిపల్ కి

సంబంధించి ప్రజల గ్రీవెన్స్, స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ ఎవరైనా మున్సిపల్ సమస్యలను పరిష్కారం చేసుకునేలా ఉండాలని మంత్రి పొన్నం సూచించారు. వడ్డీలేని రుణాలు 1700 సంఘాలకు ఆన్‌లైన్ లో ట్రాన్సఫర్ చేయబడ్డాయి. పట్టణంలో మహిళా శక్తిని బలోపేతం చేస్తాం.భవిష్యత్ లో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మానేరు రివర్ ఫ్రంట్ పేజ్ 1 లో 72 శాతం పనులు పూర్తయ్యాయి. ఫేజ్ 2 పనులో డ్రైనేజీ సిస్టం ఇంక్లూడ్ చేయడం జరిగింది త్వరగా ప్రారంభించాలి.

టూరిజం ప్రాజెక్ట్ ద్వారా అభివృద్ధి చేయాలి.గతంలో 100 కోట్లు నిధులు విడుదల చేశారు. 30 కోట్లు నిధులు మాత్రమే శాంక్షన్ అయ్యాయి. 5 కోట్లు ఖర్చు అయ్యాయని నివేదిక ఇచ్చారు. త్వరగా ఆ ప్రాజెక్ట్ పూర్తి చేసేలా ముందుకు తీసుకుపోతున్నాం.స్మార్ట్ సిటీ లో భాగంగా ఇందిరా చౌక్ లో కోటి 30 లక్షల బిల్లు ఉంటే 50 లక్షలు అదనంగా ఖర్చు చేశామన్నారు. అధికారికంగా అనుమతులు తీసుకొని నిర్మించబడ్డ వాటిపై విజిలెన్స్ ఎంక్వరి జరుగుతుంది. త్వరలోనే అడిషనల్ కలెక్టర్ నేతృత్వంలో విజిలెన్స్ ఎంక్వైరీ జరుగుతుంది.తప్పుల దొర్లుతున్న వద్ద చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. గతంలో పట్టణంలో పోలిసులు ,రెవెన్యూ ,మున్సిపల్ ఫ్రీ సిగ్నల్ లాగ ఉండాలని అనుకున్నాం తరువాత సిగ్నల్‌లు ఏర్పాటు చేశారు .

# మానవ మనుగడకు సవాల్‌గా మారిన ప్లాస్టిక్ భూతం

## మొక్కలు పెంచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

**ఏఎస్ రావు నగర్ జూన్ 18( నిఘా న్యూస్)**
మొక్కలను పెంచడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళ వారం కుషాయిగూడ ప్రభుత్వ పాఠశాలలో మన బడి కార్యాలయంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సృష్టిలో సమస్త జీవరాసులు ఒకదానిపై మరొకటి ఆధారపడి పర్యావరణాన్ని కలుషితం చేయడాన్ని ఆపివేద్దాం. మన అందరికీ ఇల్లు లాంటి భూమాతను చాలా ఆరోగ్యకరంగా ఆకు పచ్చగా ఉంచేందుకు కృషి చేద్దామని, రానున్న రోజుల్లో పర్యావరణ మార్పులు, కాలుష్య భూతమే ప్రపంచ మానవాళికి పెను సవాలుగా మారబోతుందని ఆ ప్రమాదాన్ని గుర్తించి ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని సూచించారు. పచ్చదనాన్ని కాపాడటంతో పాటు ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించడం కూడా అంతే ముఖ్యం అని ఆరోగ్యకరమైన వాతావరణంలో మనం నివసించటంతో పాటు రానున్న తరాలకు ఈ భూమిని, పర్యావరణ సమతుల్యతను అంతే ఆరోగ్యంగా అందించడం మన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాపు రెడ్డి ఉపాధ్యాయులు ,విద్యార్థులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జంతు వ్యర్థాల తొలగింపు హర్షణీయం



**పహాడీషరీఫ్, జూన్ 18 (నిఘా న్యూస్) :** జంతు వ్యర్థాల తొలగింపు హర్షనీయమని జల్పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ మైనార్టీ ఉపాధ్యక్షుడు హుస్సేన్ తెలిపారు. వాది ఏ ముస్తఫాలో పేరుకు పోయిన జంతు వ్యర్థాలను శానిటేషన్ సిబ్బంది ట్రాక్టర్లో వేసి కాలనీ నుంచి దూరంగా తరలించారు .పనులను పరిశీలించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా జంతు బలులు ఇచ్చిన అనంతరం జంతు వ్యర్థాలను కాలనీలలో రహదారి వెంట వేశారన్నారు. కుప్పలు కుప్పలుగా పేరుకొని పోయాయి అన్నారు. త్వరగా నిర్థారణలు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి కమిషనర్ వాణి రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వారు స్పందించి ట్రాక్టర్లు ఏర్పాటు చేయించి ఎత్తి వేయించారన్నారు. కాలనీ, బస్తీలలో వ్యర్థాలతో దుర్వాసన రాకుండా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, కమిషనర్ వాణిరెడ్డికి హుస్సేన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే మున్సిపాలిటీ పరిధిలో అన్ని చోట్ల జంతు వ్యర్దాలను తొలగించాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ కుమార్ పాల్గొన్నారు.

## కేంద్ర స్కాలర్షిప్‌కు ఎంపికైన తూప్రాన్ విద్యార్థులు




**తూప్రాన్ జూన్ 18 (నిఘా న్యూస్)**
మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని హైస్కూల్ బాలుర విద్యార్థులు 2024-25 సంవత్సరముకు జరిగిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ నకు 23 మంది పరీక్షలు రాయగా ఇందులో ఐదుగురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి ఎంపికయ్యారు. ఇందులో సర్గల లోకేష్, కె. కార్తీక్, ఎం. నవదీప్, వి. ఆకాష్, బి. విష్ణువర్ధన్ అనే విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో ప్రధాన ఉపాధ్యాయులు ఈ సందర్భంగా విద్యార్థులను ప్రశంసించారు. వారు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జరిగిన ఈ పరీక్షలలో మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ లోని బాలుర హైస్కూల్లో 23 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఐదుగురు ఉత్తీర్ణత సాధించారు. ఇందుకుగాను మా స్కూల్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయురాలకు ప్రత్యేకమైన అభినందనలు తెలుపుతూ తూప్రాన్ మున్సిపల్ వివిధ గ్రామాల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని అన్ని విధాల వసతులతో పాటు పాఠ్య పుస్తకాల పంపిణీ, నోటుబుక్కుల పంపిణీ, స్కూల్ డ్రెస్సులు వాటిని ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలకు ప్రభుత్వ పాఠశాలలే నిదర్శమని వారి సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వర్షాకాలం సమస్యలు తలెత్తకుండా చూడండి

- కార్పొరేటర్ బండారు శ్రీవాణి



**రామంతపూర్ జూన్ 18( నిఘా న్యూస్):** వర్షాకాలంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి అధికారులకు సూచించారు. మంగళవారం వార్డు కార్యాలయంలో జిహెచ్ఎంసిహెచ్ ఎం డబ్ల్యు ఎస్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని రామంతపూర్ లో పలు కాలనీలలో రోడ్డు మరమ్మతులు త్రాగే నీటి సంబంధించి వర్షపు నీటి సమస్య, డ్రైనేజీ సమస్య తదితర సమస్యలు తలెత్తకుండా చూడాలని సూచించారు. సమీక్ష సమావేశంలో హెచ్ఎమ్డబ్ల్యూఎస్ జిఎం. రజనీకాంత్ రెడ్డి, ఏఈ, పల్లె రవీంద్ర, మేనేజర్ కిషన్, ఏఈ శ్వేతా శ్రీ, వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బండారు శ్రీవాణి మాట్లాడుతూ పలు కాలనీలలో రోడ్లపైన డ్రైనేజీకి సంబంధించి మ్యానువల్స్ పైన కవర్లు లేని చోట కవర్లు వేయాలని, రోడ్లు తవ్విన చోట వెంటనే వాటిని మరమ్మతు చేసి మూసివేయాలని, ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అధికారులు పాల్గొన్నారు.

## సగంలో నిలిచిన ఆర్డీవో కార్యాలయం పనులు



**తూప్రాన్ జూన్ 18 (నిఘా న్యూస్)**
మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పట్టణంలోని రెవెన్యూ డివిజన్ ఇంటిగ్రేటెడ్ కార్యలయం అసంపూర్తితో పనులు నిలిచిపోవడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ నిధులను విడుదల చేసి పనులను ప్రారంభించి కట్టడాలను పూర్తి చేశారు. కానీ కార్యాలయం రూపురేఖలు పూర్తి కాక పోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తపరిచారు . రాష్ట్రంలో కొత్తగా ప్రభుత్వం ఏర్పాటు కావడంతో వచ్చే నిధులు నిలిచిపోయినాయి. ఈ కార్యాలయానికి ఎప్పుడు మోక్షం కలుగుతుందోనని ప్రజలతోపాటు అధికారులు సైతం వేచి చూస్తున్నారు. సంబంధిత కాంట్రాక్టర్లు తక్షణమే స్పందించి అధికారుల వద్దకు వెళ్లి మిగిలి ఉన్న పనులను పూర్తి చేసేలా చర్యలను తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

## తూప్రాన్ మండల సర్వసభ్య సమావేశం



**తూప్రాన్ జూన్ 18 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ గడ్డి సప్న యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా వివిధ శాఖలకు సంబంధించిన కార్యక్రమాలను ఎంతవరకు పూర్తి చేశారో ఆయా శాఖల అధికారులు ఈ సమావేశంలో వివరించారు. పెండింగ్ లో ఉన్న పలు కార్యక్రమాలను అతి త్వరలోనే పూర్తిచేయాలని అధికారులను ఎంపీపీ కోరారు. గడిచిన ఐదు సంవత్సర కాలంలో సంబంధిత ఎంపీటీసీల నుండి సంబంధిత అధికారుల నుండి మంచి స్పందన రావడం ఎంతో సంతోషకరమని ఎంపీపీ, వైస్ ఎంపీపీ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ. ఉమన్నగారి శరణ్య భాస్కర్ రెడ్డి, ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి, డిఎల్పిఓ శ్రీనివాసరావు, ఎంపీఓ, ఎంపీటీసీలు సంతోష్ రెడ్డి, పంజాల వెంకటమ్మ, ఎంపీఓ. వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ, ఆయాల వేతనం పెంచాలి



- రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు పది లక్షలు ఆయాలకు ఐదు లక్షలు చెల్లించాలి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య

**కరీంనగర్ జూన్ 18 (నిఘా న్యూస్) :** అంగన్వాడి ఆయాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం కరీంనగర్ రూరల్ సిడిపిఓ సబితకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడి ఆయాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కు సంబంధించి 2023లో సెప్టెంబర్ నెలలో జీవో నెంబర్ 10 ని విడుదల చేసిందని ఈ జీవ ప్రకారం అంగన్వాడీ టీచర్లకు లక్ష ఆయాలకు 50 వేలు బెనిఫిట్ ఇవ్వాలని ఆదేశించారని ఈ జీవోకు వ్యతిరేకంగా 24 రోజుల పాటు సమ్మె నిర్వహించడం జరిగిందని సమ్మె కాలంలో కాంగ్రెస్ నాయకులు దీక్షల వద్దకు వచ్చి సంఘీభావం తెలిపినారు. కొత్తగా వచ్చిన ప్రభుత్వం ఈ మధ్యకాలంలో ఈ జీవోను జారీ చేయాలని ఆదేశాలు ఇచ్చారని దీనిని ప్రభుత్వం పునరాలోచించి వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద టీచర్లకు 10 లక్షలు ఐదు లక్షలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. దీంతోపాటు ఎన్నికల్లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం టీచర్లకు ఆయాలకు 18వేల వేతనం చెల్లించాలని కోరారు. గతంలో చేసిన 24 రోజుల సమ్మె కాలపు వేతనం కూడా ఇవ్వాలని పేర్కొన్నారు. ప్రభుత్వ వెబ్ సైట్లో అంగన్వాడీ టీచర్లను ఆయాలను ప్రభుత్వ ఉద్యోగులుగా చూపెడుతున్నారని ఇలా చూపెట్టడం ద్వారా వీరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గౌరవ వేతనం పొందుతున్న వీరిని ప్రభుత్వ వెబ్ సైట్లో సవరణ చేసి ప్రభుత్వ పథకాల అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. 60 సంవత్సరాల లోపు ఉన్న వారిని వాలంటరీ రిటైర్మెంట్ కి అనుమతించాలని, అంగన్వాడి టీచర్ల ఆయాల నియామకలో కారుణ్య నియామకాలు జరపాలని అంగన్వాడీ టీచర్స్ కు మిషన్ భగీరథ సర్వే పనులు అప్పగించ వద్దని పై సమస్యలతో పాటు పెండింగ్ లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిడిపిఓను కోరారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సమ్మయ్య హెచ్చరించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో అంగన్వాడీ టీచర్స్ ఆండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలుఏ.రజిత,ప్రధాన కార్యదర్శిడి.రజిత, జిల్లా నాయకురాళ్లు వై.పద్మ,బి.కవిత,ఎస్.అంబికా దేవి భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నను సన్మానించిన మున్నూరు కాపు ప్రతినిధులు

**మేడిపల్లి జూన్ 18 (నిఘాన్యూస్) :** నల్లగొండ వరంగల్ ఖమ్మం జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుండి అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ ను మంగళవారం తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. మహాసభ అధ్యక్షుడు, న్యాయవాది మణికొండ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మల్లన్నను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమములో మహాసభ ఉపాధ్యక్షుడు, న్యాయవాది కొండూరు వినోద్ కుమార్, జితేందర్, కార్యదర్శి కొంతం సురేష్ బాబు, కార్యవర్గ సభ్యులు గడేకర్ల సత్యనారాయణ, కాటం సునీల్, పలుగుల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్టెల సుభాష్, మహాసభ మీడియా కమిటీ



కన్వీనర్, కంచుకట్ల ప్రకాష్, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు గంటా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణపై పన్ను ఎత్తివేయాలి

- చట్టంలో లేని వ్యవస్థను ప్రజలపై రుద్దడం నేరం
- అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్



**వనపర్తి జూన్ 18(నిఘా న్యూస్):** వనపర్తి పట్టణంలో చెత్త సేకరణకు మున్సిపల్ అధికారులు చెత్త పన్ను వేసి ప్రజలపై పెను భారం మోపారని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఉచితంగా చెత్త సేకరణ చేసేవారని, కానీ ప్రస్తుతం చెత్తపై పన్ను వేసి ప్రజలకు ఇబ్బందులు గురిచేస్తున్నారని, తక్షణమే చెత్త సేకరణ పన్ను ఎత్తి వేయాలని, పాత పద్ధతిలో చెత్తను సేకరించాలని ఆయన డిమాండ్ చేశారు. జోగులాంబ గద్వాల మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్మన్ కేశవ్ చెత్త పన్నును ఆపివేశారని ఈ సందర్భంగా ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ మాట్లాడుతూ చట్టంలో లేని వ్యవస్థను ప్రజలపై రుద్దడం నేరమని, ప్రజలు తమ ఇంటి ట్యాక్స్ లో కట్టే పన్నుల్లోనే అన్ని కలిపి ఉంటాయని అన్నారు. వనపర్తి మున్సిపాలిటీలో కొత్తగా చెత్త పన్ను వేయడం దారుణమని, గత సంవత్సరంగా ప్రజల మీద పెట్టిన ఈ భారాన్ని తొలగించాలని, గద్వాల కౌన్సిల్ లో చేసిన తీర్మానాన్ని వనపర్తి మున్సిపాలిటీలో కూడా చేయాలని, అవసరమైతే మున్సిపాలిటీ ద్వారానే ఈ భారాన్ని భరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, బొడ్డుపల్లి సతీష్ ఆంజనేయులు, శివ తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ శెట్టిని సన్మానించిన వర్తక సంఘం నేతలు



**వనపర్తి జూన్ 17(నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ పూరి సురేష్ శెట్టిని వర్తక సంఘం నేతలు ఘనంగా సన్మానించారు. ఇటీవల పూరి సురేష్ శెట్టికి డాక్టరేట్ అవార్డు వచ్చిన సందర్భంగా మంగళవారం పట్టణ వర్ధక సంఘం నాయకులు వారి స్వగృహానికి వెళ్లి శాలువాతో సన్మానించారు. పూరి సురేష్ శెట్టికి అవార్డు రావడం ఈ కమ్యూనిటీకి గర్వకారణమని, ఇటువంటి అవార్డులు ఇంకెన్నో రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్తక సంఘం పట్టణ అధ్యక్షుడు పాలాది సుమన్, ఉపాధ్యక్షుడు దోమ శివకుమార్, ట్రెజరర్ ఎల్ శెట్టి వెంకటేష్, కొండా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన నేతలు



**మనోహరాబాద్ జూన్ 18 (నిఘా న్యూస్)**
మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి భాషాబోయిన చంద్ర శేఖర్ లా ప్రోద్బలంతో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు సమక్షంలో బీజేపీలో సుమారు 30 మంది యువకులు, వివిధ పార్టీల కార్యకర్తలు, గ్రామస్తులు బీజేపీ లో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుచారం జక్కిడి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నరేందర్ చారి, జిల్లా నాయకులు ఎల్. ప్రభాకర్ గౌడ్, కుమ్మరి, నాగరాజ్, కె.కృష్ణ, కొత్తూరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయడం నా అదృష్టం





- వనపర్తి జిల్లా ఎప్పటికీ నా గుండెల్లో ఉంటుంది
- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి,జూన్18(నిఘా న్యూస్):** ఐఏఎస్ అధికారిగా ప్రజలకు సేవ చేసే అవకాశం చాలా తక్కువ మందికి వస్తుందని, అలాంటి అవకాశం తనకు రావడం వనపర్తి జిల్లా ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కినందుకు చాలా గొప్పగా భావిస్తున్నానని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ అధ్యక్షతన బదిలీపై సూర్యాపేట జిల్లాకు కలెక్టర్ గా వెళ్తున్న తేజస్ నందలాల్ పవార్ కు జిల్లా అధికారులు, యంత్రాంగం ఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లా అధికారులందరూ కలెక్టర్ తో తమకున్న అనుబంధాన్ని, అనుభవాల్ని సభా వేదికగా పంచుకున్నారు. వీడ్కోలు సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేసిన భావోద్వేగ ప్రసంగం అందరి దృష్టిని ఆకట్టుకుంది. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ అధికారిగా ప్రతి ఒక్కరూ ప్రజలకు అత్యున్నత స్థాయి సేవలు అందించాలని సూచించారు. ప్రతి అధికారి నిత్యం ఎంత మందికి సేవ చేసాం.. ఇంకా ఎంత మందికి చేయాలనే సంకల్పం కలిగి ఉండాలన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రజా సేవ చేసే అవకాశం పొందిన మనం ఎక్కడి నుంచి వచ్చాము. ఇంకా గమ్యాన్ని చేరుకునేందుకు ఎంత దూరం ప్రయాణించాలనే విషయాల్ని గుర్తుంచు కోవాలన్నారు. ఆపదలో ఉన్న వ్యక్తికి మనం తప్ప అతన్ని ఆదుకోవడానికి ఎవరూ లేరు అని భావించి సేవ చేయాలన్నారు. ఐఏఎస్ అధికారిగా ప్రజలకు సేవ చేసే అవకాశం చాలా తక్కువ మందికి వస్తుందని, అలాంటి అవకాశం తనకు వచ్చినందుకు ఎంతో గొప్పగా భావిస్తున్నాన్నారు. జిల్లా కలెక్టర్ గా వనపర్తికి వచ్చిన తర్వాత పరిపాలనలో ఇక్కడి అధికారులు సహాయ సహకారాలు అందించారని తెలిపారు. వనపర్తి జిల్లా ప్రజలకు సేవ భాగ్యం దక్కినందుకు చాలా గొప్పగా భావిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తులో తాను ఎక్కడ ఉన్నా వనపర్తి జిల్లా తన గుండెల్లో ఉంటుందని కంటతడి పెట్టుకున్నారు. అనంతరం అన్ని శాఖల జిల్లా అధికారులు, తమ సిబ్బందితో కలిసి కలెక్టర్ దంపతులకు పూల బొకేలు ఇచ్చి శాలువాలతో సత్కరించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం.నగేష్, అదనపు ఎస్పీ రామదాసు, జడ్పీ సీఈఓ యాదయ్య, టీజీఓ అధ్యక్షులు సురేష్, టీఎన్జీఓ అధ్యక్షులు అశోక్, ట్రెసా అధ్యక్షులు మల్లిఖార్జున, అన్ని జిల్లా శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మోటూరు హనుమంతరావు 23వ వర్ధంతి




**వనపర్తి జూన్ 18(నిఘా న్యూస్):** ప్రజా సమస్యలపై అసెంబ్లీ, పార్లమెంటు సమావేశాల్లో పలు అంశాలపై చర్చించి ప్రజలకు ఉపయోగపడే చట్టాలను తీసుకొచ్చిన నాయకుడు కామ్రేడ్ మోటూరు హనుమంతరావు అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్ అన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో కామ్రేడ్ మోటూరు హనుమంతరావు 23వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న మహా వ్యక్తి, కమ్యూనిస్టు పార్టీని తీర్చిదిద్దిన నాయకుడు మోటూరు హనుమంతరావు అని ఆయన గుర్తు చేశారు. ప్రజాశక్తి దినపత్రిక సంపాదకులుగా ఉంటూ రైతు కార్మిక సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ వ్యాసాలు రాసేవారని మితవాద, అతివాద పోకడల నుండి పార్టీని రక్షించుకోవడంలో ఆయన క్రియాశీలకంగా వ్యవహరించాలని చెప్పారు. వారి స్ఫూర్తితో రానున్న రోజుల్లో సిపిఎం పార్టీ విస్తరణకు కృషి చేయాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.బాల్ రెడ్డి, నాయకులు ఉమా సాయిలీల, బాలపీరు, పురుషోత్తం సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.



దేశ రాజధాని ఢిల్లీలో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం ఎంపీబండి సంజయ్ అధికారిక నివాసంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల బిజెపి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అంజాగౌడ్.ప్రధాన కార్యదర్శులు, క్రాంతి,నరేశ్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు వెంకన్న, రమేషగౌడ్,రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

*– ముస్తాబాద్ జూన్ 18(నిఘా న్యూస్)*

# ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు కష్టాలు

- ఆదాయం ఉన్నా పట్టించుకోని అధికారులు
- సమస్యలు పరిష్కరించుకుంటే ఆందోళన తప్పదు
- పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము



**వనపర్తి జూన్ 18(నిఘా న్యూస్):** వనపర్తి ఆర్టీసీ బస్టాండ్ లో నిత్యం ప్రయాణికులు పలు ఇబ్బందులు పడుతున్నారని వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము అన్నారు. వనపర్తి కొత్త బస్టాండ్ లో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంగళవారం ఆర్టీసి డిపో మేనేజర్ వేణుగోపాల్ కు బిజెపి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్టాండ్ లో ఆర్టీసీ కాంప్లెక్స్ కు లక్షల రూపాయల ఆదాయం వస్తున్న బస్టాండ్ లో మహిళలకు సరైన వసతులు కల్పించలేదని, రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అని చెప్పి మహిళా ఓట్లతో గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తున్న మహిళలకు ఎన్నో కష్టాలు ఎదురవుతున్నాయని ఆయన గుర్తు చేశారు. సరైన సమయంలో బస్సులు లేక ప్రయాణికులు విసుకు చెందుతున్నారని, రోజురోజుకు రద్దీ పెరుగుతున్న కారణంగా మహిళలకు ఆర్టీసీ బస్టాండ్ లో కూర్చోవడానికి సీట్లు, మంచినీటి వసతి, మూత్రశాలల వసతి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన ఎంపీ ఎన్నికల్లో మహిళలు రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్తారని అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 హామీల్లో మహిళలకు ఉచిత బస్సు హామీ తప్పా మరేవి అమలు చేయలేదని ఆయన విమర్శించారు. బస్టాండులో ప్రయాణికులకు సరైన వసతులు కల్పించకుంటే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి రామన్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, బిజెపి పట్టణం ఉపాధ్యక్షులు కుమారస్వామి, అధికార ప్రతినిధి పెద్దిరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్, ఐటీ సెల్ కన్వీనర్ విజయ్ కుమార్ సాగర్, పట్టణ ఉపాధ్యక్షులు పిఎం రాము, గోవిందు, అనిల్ కుమార్ గౌడ్, జ్ఞానేశ్వర్, జంగాలగుట్ట శివ, ఓం ప్రకాష్ చారి, రాజనగరం రవి, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

- బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ



**సోమాజిగూడ జూన్ 18 (నిఘా న్యూస్):** కేవైసీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో సోమజిగూడా ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యామ్ కురుమ, కేవైసీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మె మహేందర్ కురుమ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కురుమల పాత్ర మరువలేనిది అని గుర్తుచేశారు. తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య దగ్గర నుండి కొనపురి సాంబశివుడు,రాములు అనేక మంది కురుమలు తెలంగాణ కోసం త్యాగం చేసిన ఘనత కురుమలకు ఉంది అని గుర్తు చేస్తూ అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కురుమలు కాంగ్రెస్ కు ఓట్లు వేసి గెలిపించడం జరిగింది.బీర్ల ఐలయ్య అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరులో 50 వేల బారి మెజారిటీ గెలిచి కాంగ్రెస్ పార్టీకి గుర్తింపు తెచ్చిపెట్టారు. బీర్ల ఐలయ్య ఆలేరు ప్రజలకు అనేక మంది పేద ప్రజలను అదుకుంటు ప్రజల మన్ననలను పొందారు. అలాంటి నాయకుని గుర్తించి కురుమలు 50 లక్షల పై చిలుకు జనాభా ప్రతిపాధికన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కురుమకి మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర నాయకులు దొడ్డి శ్రీనాథ్ కురుమ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బండారు శ్రీశైలం కురుమ, కేవైసీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బీర్ల శ్రీనివాస్ కురుమ ప్రధాన కార్యదర్శి కుండే కృష్ణ కురుమ ఓయూ మహేష్ కురుమ,జిల్లా నాయకులు సరికొండ రమేష్ కురుమ, రవి కురుమ రాజు కురుమ కొండకల్ల శ్రీనివాస్ బండ నవీన్ కురుమ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సందీప్ కుమార్ ఝూ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి రాగా, కలెక్టర్ కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

*– వేములవాడ జూన్ 18 (నిఘా న్యూస్)*

# 18-06-24@కొత్తగూడెం



- కాంగ్రెస్ ఎన్నికల హామీలను అమలు చేయాలి
- ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీల ధర్నా

**కొత్తగూడెం జూన్ 18(నిఘా న్యూస్) :** అంగన్వాడీ సిబ్బందికి ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామాలను అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఐసిడిఎస్ అర్బన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కంచర్ల జమలయ్య, అంగనవాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు గోనె మణి మాట్లాడుతూ ఐసిడిఎస్ 1975 ఏర్పడినాటి నుంచి గౌరవ వేతనం పేరుతో అంగనవాడి కేంద్రాలు నిర్వహిస్తున్న చాలీచాలని వేతనాలతో పోషణం భారంగా జీవిస్తున్న అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం టీచర్లకు రూ.26 వేలు హెల్పర్లకు రూ.21 వేలు ఇవ్వాలని అనేకసార్లు పోరాటం చేస్తున్నామని, గత ప్రభుత్వ పాలనలో అంగన్వాడీ టీచర్ల సమస్యలపై జిల్లా కలెక్టరేట్లు ముందు 24 రోజులపాటు సమ్మె సందర్భంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకొస్తే అంగనవాడి టీచర్ల హెల్పర్లు సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అంగన్వాడీ టీచర్లకు రూ.18 వేలు హెల్పర్లకు రూ.15 వెల్ వేతనాలు ఇస్తామని హామీ ఇచ్చారని, ఆ హామీని ఆరునెలలు గడుస్తున్నా అమలు చేయకపోవడం విచారకరమని అన్నారు. ఈ ప్రభుత్వం కుడా గత ప్రభుత్వం మాదిరిగానే అంగన్వాడీ టీచర్లుకు సకాలంలో వేతనాలు చెల్లించకుండా ఇబ్బందులు పెడుతుండటంతో సందర్భంగా సిడిపిఓ కార్యాలయాలను ముందు ధర్నా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచరుకు ఐదు లక్షలు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది కానీ ప్రస్తుతం టీచర్లకు లక్ష రూపాయలు, హెల్పర్లకు రూ.50,000 చెల్లింస్తామని జీవో ఇచ్చారని తెలిపారు.ఈ జోవో వలన అంగన్వాడీ టీచర్లు, ఆయాలు అన్యాయం జరుగుతుందని తక్షణమే ఈ జీవోను రద్దుచేసి సమ్మె కాలంలో ఇచ్చిన హామీని తక్షణమే వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లకు టి ఏ ఢి ఏ తక్షణమే ఇవ్వాలని పెండింగ్లో ఉన్న ఇంటి కిరాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టుల్ని తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రమాదేవి, కనకమ్మ, సరోజ, జానకి, అలివేలు, భాగ్య, రామలక్ష్మి, రజిని, నాగమణి పాల్గొన్నారు.

# తిలక్ నగర్‌లో స్కూల్ వ్యాన్ బీభత్సం

- రెండు దుకాణాలు ధ్వంసం




**నల్లకుంట జూన్ 18(నిఘా న్యూస్):** నల్లకుంట తిలక్ నగర్ ప్రధాన రహదారిలో వేగంగా వెళుతున్న ఓ ప్రైవేట్ స్కూల్ వ్యాన్ అదుపుతప్పి పక్కనే ఉన్న దుకాణాల్లోకి దూసుకు వెళ్ళింది. ఈ ప్రమాదంలో రెండు దుకాణాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం ఉదయం స్కూల్ విద్యార్థులను ఎక్కించుకోవడానికి వెళ్తున్న వ్యాన్ తిలక్ నగర్ వద్దకు రాగానే అదుపుతప్పి పక్కనే ఉన్న వెల్డింగ్ షాప్, టీ స్టాల్,షాప్ లోని దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో దుకాణాల్లో ఉన్న సామాగ్రి పూర్తిగా ధ్వంసం అయింది. ఈ ఘటన జరిగిన సమయంలో వ్యాన్ లో విద్యార్థులు లేక పోవడంతో పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ నిర్లక్ష్యంగా మితిమీరిన వేగంతో వ్యాన్ ను నడపడం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులుఆరోపించారు. ఈ ప్రమాదంతో తిలక్ నగర్ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ రాకపోకలు స్తంభించి పోయాయి. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని డ్రైవర్ అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు. డ్రైవర్ని కాచిగూడ పోలీస్ స్టేషన్ కి తరలించారు.



మేడ్చల్ మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే తో కలిసి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని మేడ్చల్ పురపాలక సంఘం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అత్వెల్లి సందీప్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సందీప్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీని నమ్ముకుని పార్టీకి ఎనలేని సేవలు చేస్తున్న మర్రి రాజశేఖర్ రెడ్డికి భవిష్యత్ రాజకీయాలలో మరింత ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన మర్యాద పూర్వకంగా కోరారు.

*– మేడ్చల్ జూన్ 18(నిఘా న్యూస్)*

## పువ్వాడను కలిసిన మీడియా అకాడమీ ఛైర్మన్



**ఖమ్మం జూన్ 18(నిఘా న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ ఛైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి మంగళవారం మాజీ శాసన సభ, శాసన మండలి సభ్యులు పువ్వాడ నాగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన పువ్వాడ ఇంటికి వెళ్లి పువ్వాడ నాగేశ్వరరావు విజయలక్ష్మి దంపతులను కలిసి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. పువ్వాడ నాగేశ్వరరావు శ్రీనివాసరెడ్డి మంచి మిత్రులన్న విషయం అందరికి విధితమే. రాష్ట్రంలో పరిస్థితులు ఇతరత్రా వ్యవహారాలపై కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరెడ్డిని పువ్వాడ అభినందించారు.

## రాజుర గ్రామ విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ



**నిర్మల్ జూన్ 18 (నిఘా న్యూస్):** రాజుర మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సురేశ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం ప్రతి విద్యార్థికి ఏడాదికి రెండు జతల దుస్తులు, పాఠ్యపుస్తకాలు ఉచితంగా అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల స్కూల్ ఛైర్మన్ బిజెపి నాయకురాలు సరస్వతి ఉపాధ్యాయులు సీసీ మహేందర్తదితరులు, పాల్గొన్నారు.

## పాము కాటుకు గురైన బీఆర్ఎస్ నేత



**వేములవాడ జూన్ 18 (నిఘా న్యూస్)**
వేములవాడ నియోజకవర్గం కోనరావుపేట మండలం వెంకట్రావుపేటలో పాము కాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైతు మంతెన శంకర్ ని పరామర్శించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి తనతో పాటు మంతెన శ్రీనివాస్ ఉన్నారు.

## నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షునిగా నరేందర్




**సిద్దిపేట జూన్ 18 (నిఘా న్యూస్) :** సిద్దిపేట జిల్లా నాయిబ్రాహ్మణ సేవా సంఘం ఎన్నికల నిర్మాణ కమిటి ఆధ్వర్యంలో మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అధ్యక్షునిగా కొత్వాల్ యాదనరేందర్, ప్రధాన కార్యదర్శి కొండూరి సతీష్ కుమార్, కోశాధికారిగా కొండూరి రాజ్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కమిటీ పెద్దలు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు యాదనరేందర్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణ సంక్షేమం కోసం గ్రామాల్లోని చిట్ట చివరి నాయి బ్రాహ్మణ కుటుంబాలకు, ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించే విధంగా కృషి చేస్తానని, నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన పెద్దలకు తోటి మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిరాల కనకయ్య, సింగిరాల శ్రీనివాస్, కొత్వాల చంద్రం, జంపాల విజయ్ కుమార్, మొలంకల శ్రీనివాస్, కొండూరి అరవింద్ కుమార్, శ్రీరామ్ బాల నర్సయ్య, కొత్వాల్ కిషన్ సూరంపల్లి గౌతమ్, దుంపల బాలా పోచయ్య ఎన్నికల అధికారులుగా కొనసాగగా జిల్లాలోని మండలాల నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు అన్నదానం



**విద్యానగర్ జూన్ 18 (నిఘా న్యూస్):** బక్రీద్ పండుగను పురస్కరించు కుని సోమవారం విద్యానగర్ లో శ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యారాణి పారిశుధ్య కార్మికులకు,పేదలకు అన్నదానము చేశారు.విశేషమైన రోజుల్లో తాము పేదలకు అన్నదానం,అల్పాహార వితరణ చేస్తుంటామని, కుల మతాలకు అతీతంగా అన్ని పండుగలకు ఏదో ఒక సేవా కార్యక్రమాలు చేస్తుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రమణ,లలిత,మాధవి పద్మ ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మల అభివృద్ధికి సహకరించండి

- తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత
- మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు బాలయ్య



**ముస్తాబాద్ జూన్ 18(నిఘా న్యూస్ )**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మల చేతివృత్తులను పునరుద్ధరించాలని ప్రభుత్వానికి చేరేలా ఎమ్మార్వో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.గ్రామాల్లో పట్టణాల్లో చేతివృత్తి కళాకారుల కళలు మూగబోయి జీవితాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు.విశ్వకర్మల నైపుణ్యం మరువలేనిది.కానీ నేటి సమాజంలో ప్రజలు కార్పొరేట్ సంస్థల వస్తువులకు అలవాటు పడడంతో చేతివృత్తి కళాకారులకు ఉపాధి లేకుండా పోయిందని వారి కుటుంబాలను కాపాడే బాధ్యత ప్రభుత్వాలపై ఉందంటూ మంగళవారం మండల స్వర్ణ కారుల సంఘము అధ్యక్షుడు చింతోజు బాలయ్య పేర్కొన్నారు.ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడుతూ కొండూరు నరసింహచారి మంగళవారం విశ్వకర్మల కులవృత్తుల అభివృద్ధి కోసం నిరాహార దీక్ష చేపట్టడానికి సిద్ధం కావడంతో వారికీ మద్దతుగా ముస్తాబాద్ లో స్వర్ణకారులందరూ ర్యాలీగా బయలుదేరి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశామని తెలిపారు. చేతివృత్తులలో ఒకటైన స్వర్ణకారుల జీవన పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని, కార్పొరేట్ జ్యువెలరీ దుకాణాలతో చేతివృత్తులు రోడ్డున పడ్డాయని, స్వర్ణకారులు మరణిస్తే ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ఇవ్వాలని,బీమా సౌకర్యాలు కల్పించాలన్నారు.జీవో ఎంఎస్ 272ను వెంటనే అమలు చేయాలని కోరుతూ ప్రభుత్వం వృద్ధ విశ్వకర్మలకు రూ.4 వేల పింఛన్ ఇవ్వాలని కోరారు.మనిషి జీవనంలో శుభ కార్యాలకు విశ్వకర్మల పాత్ర చాలా ముఖ్యమైనదని వెల్లడించారు. విశ్వకర్మల చేసే వృత్తులపై ఎన్నో ఫిర్యాదులు వచ్చినా ఎదుర్కొన్న సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రాణత్యాగం చేయడంలో విశ్వకర్మల ముందు వరుసలో ఉన్నారని గుర్తు చేశారు.గత ప్రభుత్వం మమ్మల్ని పట్టించుకోలేదని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి విశ్వకర్మల చేతివృత్తులను ఆదుకోవాలని వినతి పత్రం తహసిల్దార్ కార్యాలయంలో అందజేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మనపల్లి సతీష్, శ్రీనివాస నారోజు రాజు, వెంగళం శ్రీనివాస్, అనిల్, సంతోష్, సత్యనారాయణ,నవీన్, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోస్ నేతలు



**వరంగల్ జూన్ 18 (నిఘా న్యూస్)**
ఉమ్మడి వరంగల్ జిల్లా టిఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్, ప్రధాన కార్యదర్శి గాదే వేణుగోపాల్ ఆధ్వర్యంలో మంగళవారం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవిని కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యోగులు తమ కర్తవ్యాన్ని నెరవేరుస్తూ జిల్లాను ముందుకు తీసుకెళ్లాలని, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని , ప్రభుత్వం ప్రవేశపెట్టే కార్యక్రమాలను ప్రజలకు అందించేందుకు బాధ్యతగా పనిచేయాలన్నారు .ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ ఉద్యోగులుగా తమ బాధ్యతను నెరవేరుస్తూ, సంక్షేమ పథకాలను అందించడంలో ప్రజలకు ప్రభుత్వానికి వారదులుగా పనిచేస్తామని ,అలాగే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కలెక్టర్ చొరవ తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, సహ అధ్యక్షులు హేమానాయక్, ఉపాధ్యక్షులు గద్దల రాజు, దుర్గారావు, ఇంద్రసేనారెడ్డి, సహాయ కార్యదర్శి లు ,రమాదేవి, రామకృష్ణ, వంశీ, ప్రచార కార్యదర్శి శంకేసి రాజేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు జి సత్యనారాయణ, మహమ్మద్ యూసుఫ్, సునీత జి నాయర్, సిటీ కార్యదర్శి మధుచంద్ర, సంగం సంగెం యూనిట్ అధ్యక్షులు కిరణ్ కుమార్, కార్యదర్శి సతీష్, వర్ధన్నపేట అధ్యక్షులు దేవేందర్ నెక్కొండ యూనిట్ కార్యదర్శి కృష్ణ, ఎంజీఎం హాస్పిటల్ యూనిట్ కోశాధికారి నాగేశ్వరరావు, సిటీ కోశాధికారి శ్రీనివాస్, మెడికల్ ఫోరం అధ్యక్షులు మాడిశెట్టి శ్రీనివాస్, కార్యదర్శి రజనీకాంత్, వెటర్నరీ ఫోరం అధ్యక్షులు సత్యనారాయణ ఎడ్యుకేషన్ ఫోరం ప్రశాంత్, నిరంజన్, చందు, మానస ఐసిడిఎస్ ఫోరం నాయకులు కుమారస్వామి, ప్రవీణ్ మార్కెట్ ఫోరం నాయకులు శివకుమార్, మురళి యాదవ్, వెంకన్న గంగాధర్, వివేక్, ఈఎస్ఐ హాస్పిటల్ ఫోరం ఆనందరావు ఆనందం జిల్లా నాయకులు రమేష్, నూతన్ ప్రసాద్ భరత్, శ్వేత శుక్రుమియా సందీప్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి భాను ప్రసాద్, మనీలా తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై చర్యలు ఉండవా..?

- ఇంచార్జ్ ఈవోకు అఖిలపక్షం ఫిర్యాదు



**ముస్తాబాద్ జూన్ 18 (నిఘా న్యూస్)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ ఇన్చార్జి ఈవో గా మల్లికార్జున్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు.గత ఈవో అనారోగ్యం కారణంగా దీర్ఘకాలిక సెలవులపై వెళ్లడంతో మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో పరిపాలన సౌలభ్యంలో ఇబ్బందులు తలెత్తకుండా రామలక్ష్మణ పల్లిలో కార్యదర్శి విధులు నిర్వహిస్తున్న మల్లికార్జున్ ఇన్చార్జి ఈవోగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అఖిలపక్ష నాయకులు,ముస్తాబాద్ యువత ముస్తాబాద్ లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాలపై ఏ నాయకులు పైరవీలు చేసిన అక్రమ నిర్మాణలు ప్రోత్సహిస్తే ప్రజల ముందు వారి పేర్లు బయటపెట్టి నిలదీయాలని పేర్కొన్నారు. ముస్తాబాద్ అభివృద్ధికి పార్టీలకతీతంగా సహకరిస్తామని ఇన్చార్జి ఇవో మల్లికార్జున్ కు తెలిపారు. అక్రమ నిర్మాణాలపై సమీక్ష నిర్వహించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అఖిలపక్ష నాయకులకు ఈవో హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్ దీటి నర్సింలు, మీస స్వామి,విజయ్ నరేష్, రాకేష్ మహేష్ బాలెల్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.

# లోపాలు సరిచేసుకోని ముందుకు సాగాలి

- జడ్పీ సమావేశంలో రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు
- కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు




**శ్రీకాకుళం జూన్ 18 (నిఘా న్యూస్):** ప్రజా ప్రతినిధులు,అధికారులు సమిష్టిగా పని చేసి,ఏవైనా లోపాలుంటే సరి చేసుకోని ముందుకు సాగాలని,జిల్లా అభివృద్ధికి పాటుపడాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. ప్రజానీకానికి ప్రభుత్వం సేవలు సమర్ధవంతంగా అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ సమావేశంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక,మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంయుక్తగా జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కార్యాలయాలకు పనిపై వచ్చిన ప్రతీ ఒక్కరికి కూర్చోబెట్టి వారికి కావలసిన పని పూర్తి చేసి పంపాలని సూచించారు.ప్రతీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కారం మండల స్థాయి వరకూ పూర్తి స్థాయిలో నిర్వహించాలని తద్వారా సమస్యలకు పరిష్కారం చూపాలన్నారు. అలాగే సంబంధిత అధికారులు తప్పక ఆయా చోట్ల హాజరు కావాలన్నారు. జిల్లాలో పారిశుధ్యం బాగు పడాలని, పంచాయతీ, మునిసిపల్ కార్యాలయాలు రానున్న ఒక్క వారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పూర్తి స్థాయిలో మెరుగుపరచాలన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలనీ, పత్రికల్లో వీటిపై కథనాలు వస్తె సంబంధిత అధికారులపై చర్యలు చేపట్టడం జరుగు తుందన్నారు. వంశధార పూర్తి చేయాలని, చివరి పంట కాలువ వరకు నీరు అందేలా జంగిల్ క్లియరెన్స్ ఇప్పటి నుంచే చేపట్టాలన్నారు. జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్ లో ట్రాన్స్ఫార్మర్లలో సిల్వర్ దొంగతనానికి గురి అయిందని, దొంగతనం చేసిన వారిపై తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. తప్పు చేస్తే తప్పక శిక్ష అనుభవించాలన్నారు. రానున్న ఖరీఫ్ నాటికి లిఫ్ట్ ఇరిగేషన్ అందుబాటులో ఉండాలన్నారు. అలాగే మొక్కలు నాటే కార్యక్రమంపై అటవీశాఖ అధికారులతో మాట్లాడుతూ ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో 194 కిలోమీటర్లు సముద్ర తీరం ఉందని ఆశాఖ తనదేనని, ఎవరికి ఏటివంటి సమస్యలు ఉన్న ఫోన్ లో సంప్రదించవచ్చని వాటి పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. కేంద్రంలో మన జిల్లాలో మన వ్యక్తి మంత్రిగా ఉండడం మనకి శుభపరిణామమని ఎంపీ రామ్మోహన్ నాయుడును ప్రత్యేకంగా అభినందించారు. కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపొందిన శాసన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ప్రపంచంలో మనదేశంలో ఎన్నికల నిర్వహణపై చాలా గొప్పగా కొనియాడుతారన్నారు. అటివంటి ఎన్నికలు నిర్వహించిన యంత్రాగానికి అభినందనలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు తప్పకుండా పాటించి అభివృద్ధికి ముందుకు సాగాలన్నారు. అన్ని శాఖలు సమన్వంతో కమిటీమెంట్ తో విధులు నిరహించాలన్నారు. అభివృద్ధి, సంక్షేమ కావాలని లక్ష్యంతో ప్రజలు ఓటు వేసి గెలిపించారని ఇందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర పౌర విమానయాన మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెనాయుడు, నూతనంగా గెలుపుందిన శాసన సభ్యులకు అభినందనలు తెలుపుతూ స్వాగతం పలికి కేంద్ర, రాష్ట్ర మంత్రులకు జ్ఞాపిక అందజేసి దుస్సాలువతో సత్కరించారు. అనంతరం జిల్లా అధికారులు వ్యక్తిగత పరిచయం చేసుకున్నారు. శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ జల జీవన్ మిషన్ పేరుతో నరసన్నపేట నియోజకవర్గంలో ఇష్టారీతిన పనులు చేశారని కానీ ఎవరికి మంచినీరు అందడం లేదని దీనిపై విచారణ నిర్వహించాలని కోరారు. గౌతు శిరీష మాట్లాడుతూ పలాస నియోజక వర్గంలో కొండలు కబ్జా చేశారని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు మాట్లాడుతూ పాతపట్నం ఆర్టీసీ బస్టాండ్ అడ్డగోలుగా ఆక్రమించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎచ్చెర్ల శాసనసభ్యులు ఎన్.ఈశ్వరరావు మాట్లాడుతూ పైడి భీమవరంలో స్థానికులకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచించారు. చివరిగా శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ వ్యవసాయ సీజన్ కాబట్టి రైతుల తక్షణ అవసరాలు తీర్చడానికి అధికారులు కృషి చేయాలని, కోడి రామ్మూర్తి స్టేడియం తక్షణమే నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, శాసనమండలి సభ్యులు వేపాడ చీరంజీవి. ఎస్పీ జి ఆర్ రాధిక, మునిసిపల్ కమీషనర్ తమిమ్ అన్సారియా, టెక్కలి సబ్ కలెక్టర్ నూరుల్ ఖమర్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం. గణపతి రావు, జిల్లాలో అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖలో లంచాల రాజులు

● విద్యార్థుల కోసం ప్రవేశపెట్టే పథకాలు

● ఈయనకు ఒక వరంలా మారినట్టు ఆరోపణలు

**ఏటపాక జూన్ 18(నిఘా న్యూస్):** విద్య లేనివాడు ఇంత పసువు అంటూ ఓ సామెతలో ఇప్పటికీ నానుడు లో ఉంది. నేటి విద్యార్థులే రేపటి తరానికి నేటి బాలలే రేపటి పౌరులంటూ అంట్టుటారు. అలాంటి బాలులకు విద్యాబుద్ధులు నేర్పి క్రమ శిక్షణ గల విద్యార్థులుగా తీర్చి దిద్దేది ఉపాధ్యాయులు. విద్యా వ్యవస్థను ప్రతిష్టపరచడానికి ప్రభుత్వాలు ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్న అంతేకాకుండా తల్లిదండ్రులకు ఆర్థిక భారం కలవకుండా కార్పొరేట్ పాఠశాలలో తలదన్నేలా ప్రభుత్వ పాఠశాలలను నిర్మిస్తూ విద్య అవసరాన్ని నూరు పోస్తున్నాయి. విద్యార్థులకు క్రమశిక్షణ నేర్పేది గురువులు. ఆ గురువులను సక్రమ మార్గంలో నడుపుతూ విద్యాశాఖలో మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వివిధ హోదాలలో అధికార వ్యవస్థ వుంది. చింతూరు సబ్ డివిజన్లోని ఒక మండల విద్యాశాఖ అధికారి తీరు విద్యాశాఖలో త్రివ చర్చనీయం సంగా మారింది. విద్యార్థుల అవసరాలను గుర్తిస్తూనే మండల పరిధిలోని ఉపాధ్యాయుల పనితీరును పర్యవేక్షిస్తూ సక్రమ మార్గంలో నడిపించాల్సిన ఓ అధికారి అవినీతిలో కూరుకు పోయారు. ఈయన తీరుతో మండల పరిధిలోని పలువురు ఉపాధ్యాయులు త్రీవ అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. కొందరు చెంచా గాలను అడ్డంగా పెట్టుకుని అడ్డగోలు దోపిడీకి తెరలేపడని చర్చ బహిరంగంగా వినిపిస్తుంది. ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రవేశపెట్టే పథకాలు ఈయనకు ఒక వరంలా మారినట్టు వినికిడి. పథకం ఏదైనా తనకంటూ వాటాల రాబట్టుకోవడంలో దిట్టగా పేరు సంపాదించుకున్నారు. ఈయన తీరుతో కిందిస్థాయి ఉద్యోగులు తీవ్ర మనస్థాపనకు గురవుతున్నట్లు తెలుస్తుంది. వ్యవస్థను సక్రమ మార్గంలో నడపాల్సిన ఆ అధికారి అవినీతి పెంచి పోషిస్తూ భారీగా వెనకేసుకున్నట్లు సమాచారం. ఈయనపై ఇప్పటికే ఎన్నో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈయన పై ఇప్పటికే ఏడు ఎనిమిది సార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు ఉపాధ్యాయ సంఘాలతో పాటు మరికొందరు ఫిర్యాదులు చేశారు. వ్యవస్థలను మేనేజ్ చేయడం దిట్ట అయిన ఈ అధికారి విచారణకు రాకుండా అడ్డుకునట్లు తెలుస్తుంది. ఈయనపై వచ్చిన ఆరోపణలకు పూర్తి ఆధారాల సమర్పించినా ఇంతవరకు ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదు. అవినీతి మార్గంతో పాటుగా సాధారణ వసూళ్లలో వచ్చిన సొమ్మును వాటాల రూపంలో కొందరు పై అధికారులకు సమర్పించుకోవడం వలనే ఈయన




ప్రతిసారి బయట పడుతున్నట్లు గుసగుసలు బలంగా విపిస్తున్నాయి. మహిళా ఉద్యోగులను ఆర్థికంగా మానసికంగా వేధిస్తుంటారని పలువురు మహిళా ఉపాధ్యాయులు వాపోతున్నారు.జిల్లాస్థాయి అధికారులు తీసుకోవాల్సిన నిర్ణయాలను ఈయన మండల స్థాయిలోనే తీసుకుంటూ ఉంటారని ఉపాధ్యాయుల వర్గాలో చర్చ నడుస్తోంది. విద్యాశాఖలో మండల స్థాయి అధికారిగా పని చేస్తున్న అవినీతి రాజులా బాగోతాన్ని భయట పెట్టడం కాకుండా ఆయనపై శాఖా పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు నుంచి డిమాండ్ వినిపిస్తుంది. ఇప్పటికే ఈయనపై ఈ మధ్యకాలంలో విచారణ జరిగిందని దీనిపై ఉన్నతాధికారులు ప్రతిపక్ష పాతంగా వ్యవహరించి నిజనిజాలు నిగ్గు తేలుస్తారో లేదా గతంలో మాదిరిగా యధావిధి తథా రాజు అంటూ ముగిస్తారో వేచి చూడాలి. ఇంతకాలం ఫ్యాను గాలి కింద సేద తీరిన అవినీతి రాజులకు చట్టపరమైన చర్యలు తప్పక ఉండకపోతాయా అంట్టు ఆయన వల్ల ఇబ్బంది పడినవారు వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారు.

## దయాలసిస్ కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు

● ఆర్‌ఎంఓ డాక్టర్ వెంకటరమణ



**వికారాబాద్ జూన్ 18 (నిఘా న్యూస్) :** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని ఆర్. ఎం. ఓ డాక్టర్ వెంకటరమణ వెల్లడించారు. అదేవిధంగా దయాలసిస్ కేంద్రంలో దయాలసిస్ కేంద్రం ఇంచార్జ్ జనరల్ మెడిసిన్ డాక్టర్ గాయత్రి ఆధ్వర్యంలో మూత్రపిండాల సమస్యలు గల వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. పర్యవేక్షణలో భాగంగా ఆర్. ఎం. ఓ డాక్టర్ వెంకటరమణ దయాలసిస్ కేంద్రాన్ని పర్యటించి మూత్రపిండాల సమస్యలు గల వారికి అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దయాలసిస్ కేంద్రం ఇంచార్జ్ జనరల్ మెడిసిన్ డాక్టర్ గాయత్రి సూచనల మేరకు టెక్నీషియన్స్ లు రోజుకు 24 గంటలు దయాలసిస్ కేంద్రంలో అందుబాటులో ఉంటూ మూత్రపిండాల సమస్యలు గల వారికి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని వివరించారు. ఐదు పడకలల లో విడతకు 5 మందికి నాలుగు విడతలుగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని వెల్లడించారు. విడతకు 5 మంది చొప్పున నాలుగు విడతలు కలిపి రోజుకు 20 మందికి రక్త శుద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. మూత్రపిండాల సమస్యలు గలవారు ఈ దయాలసిస్ కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇది ప్రభుత్వ ఆసుపత్రి కావున నిరుపేద ప్రజలకు ఆర్థిక భారం తగ్గుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టెక్నీషియన్లు రిజ్వాన్, సుదర్శన్, శివ, అర్చన, భువనేశ్వరి, డి ఈ ఓ షకీల్ ఉన్నారు.

## ఘనంగా బీజేపీ నేత జన్మదిన వేడుకలు



**బాలాపూర్ జూన్ 18 (నిఘా న్యూస్) :** బీజేపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి జన్మదిన వేడుకలు కార్యకర్తలు, అభిమానుల మధ్య బాలాపూర్ లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయనను బీజేపీ కార్యకర్తలు నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి ఆయనకు శాలువాలు కప్పి బొకేలు వేసి సత్కరరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక హిందుత్వాదిగా, బిజెపి కార్యకర్తగా తాను 37 సంవత్సరాల నుండి బీజేపీ పార్టీలో ఒక సైనికునిగా పనిచేస్తూ ఒక సాధారణ కార్యకర్త నుండి సింగిల్ విండో చైర్మన్ గా ఇప్పుడు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అంచెలంచెలుగా ఎదిగి ఎన్నో పదవులు చేపట్టాలని అన్నారు. తాను టైగర్ నరేంద్ర, బద్దం బాల్ రెడ్డి, నల్లు ఇంద్రసేనారెడ్డి ల సహకారంతో పార్టీలో అంచలంచెలుగా ఎదిగానని అన్నారు. తాను ఎల్లప్పుడూ పార్టీ ప్రతిష్ట కోసమే పని చేశానని, ఇటీవల జరిగిన ఎన్నికలలో పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ పార్టీ ఘనవిజయం సాధించిందని, మహేశ్వరం నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల కంటే 50 వేల ఓట్లు ఎక్కువనే సాధించిందని అన్నారు. ఈ చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం విజయాన్ని ప్రజలకు అంకితం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో అగ్ర నాయకుల నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రాబోతుందని చెప్పారు. దేశంలో 1962 సంవత్సరం తర్వాత మొదటిసారి నరేంద్ర మోడీ నాయకత్వంలో మూడవసారి అధికారంలోకి వచ్చిందని అన్నారు. తెలంగాణలో బీజేపీకి ఓటు బ్యాంకు గణనీయంగా పెరిగిందని, అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంటు ఎన్నికల్లో ఇది రుజువైందని అన్నారు. బిజెపి సీనియర్ నాయకులు వీరేందర్ గౌడ్, కార్పొరేటర్లు, బిజెపి నాయకులు అధ్యక్షులు కార్యదర్శులు, నాయకులు కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## మొరవపల్లిలో శ్రీశ్రీ ధనుమకొండ గంగమ్మ జాతర

● పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే సతీమణి పులివర్తి సుధా రెడ్డి



**చంద్రగిరి జూన్ 18(నిఘా న్యూస్) :** పాకాల మండలం దాములచెరువు పంచాయతీ మొరవపల్లీలో శ్రీశ్రీశ్రీ ధనుమకొండ గంగమ్మ జాతర ఘనంగా గ్రామస్తులు మంగళవారం నిర్వహించారు. ఈ జాతర కార్యక్రమానికి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి పూజా కార్యక్రమాలలో పాల్గొని పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామస్తులు,టిడిపి నేతలు,మహిళా నేతలు కలిసి ఘన స్వాగతం పలికి,ఆమెను సన్మానించారు. గ్రామంలో ప్రతి ఒక్కరిని పేరు పేరునా ఆప్యాయంగా పలకరించారు.

## జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించాలి



● డీఈవోకు జర్నలిస్టులు వినతిపత్రం

**వనపర్తి జూన్ 18(నిఘా న్యూస్):** ప్రైవేట్ పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందించే విధంగా కృషి చేయాలని టియుడబ్ల్యుజే (ఐజేయు) వనపర్తి పట్టణ శాఖ ఆధ్వర్యంలో జర్నలిస్టులు డీఈవో కార్యాలయంలో మంగళవారం డిఇఓ గోవిందరాజులు కు వినతిపత్రం అందజేశారు. గతేడాది మాదిరిగా 2024 -25 విద్యాసంవత్సరానికి గాను ప్రతి ప్రైవేటు పాఠశాలల్లో జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య అందే విధంగా చూడాలని,ప్రతి పాఠశాలకు ఉచిత విద్యపై సర్క్యులర్ జారీ చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన డీఈవో గోవిందరాజులు రెండు లేదా మూడు రోజుల్లో ప్రతి జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందే విధంగా సర్కులర్ జారీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) మాజీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు మల్యాల బాలస్వామి, జర్నలిస్టులు కుమార్, సీల్ మూర్తి ఆంజనేయులు, తిరుపతయ్య, ముంత రవి యాదవ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ డైరెక్టర్లకు శిక్షణ




**దమ్మపేట జూన్ 18 (నిఘా న్యూస్)** దమ్మపేట రైతు వేదిక నందు అశ్వారావుపేట, దమ్మపేట, అంకంపాలెం, మూకమామిడి, వెంకటాద్రి ఎఫ్ పి ఓ డైరెక్టర్లకు శిక్షణా కార్యక్రమం యాక్సెస్ డెవలప్మెంట్ సర్వీసెస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శిక్షకుడు నవీన్ మాట్లాడుతూ ఎఫ్ పి ఓ లు 3 సంవత్సరములు పూర్తి చేసుకున్నాయని, ఇకనుండి డైరెక్టర్లు మరికొంతమంది రైతులను భాగస్వాములుగా చేయాలని, వ్యాపార కార్యక్రమాలను సక్రమంగా నిర్వహిస్తూ లాభల బాటలో నడిపే విధంగా ఉండాలని తెలిపారు. తద్వారా ఎఫ్ పి ఓ సభ్యులకు ఆదాయం చేకూరుతుంది అని తెలిపారు. యాక్సెస్ డెవలప్మెంట్ సర్వీసెస్ మేనేజర్ సుబ్బారావు మాట్లాడుతూ పామాయిల్ పంటలో అంతరపంటలపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా లభించే పథకాలను ఎఫ్ పి ఓ లకు లభించేలా కార్యాచరణ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యాక్సెస్ డెవలప్మెంట్ సర్వీసెస్ మేనేజర్ సుబ్బారావు, కో ఆర్డినేటర్లు కాలేశ్వరరావు, రవి శంకర్,డైరెక్టర్లు ఆళ్ల నాగేశ్వరరావు,కొక్కరపాటి పుల్లయ్య, తుమ్మ రాంబాబు,తగరం జగన్నాథం,నారం అప్పారావు, తుంబూరు మహేశ్వరం,కొయ్యల అచ్యుతరావు,అప్పన్న, దుర్గాప్రసాద్, కునుసోతు చిట్టిబాబు, గడ్డం వెంకటేశ్వరావు, సిద్దిన చలపతిరావు, కరుటూరి కృష్ణ, జయచంద్రరావు, చీకటి చిట్టిరావు, తదితరులు పాల్గొన్నారు.

## చనిపోయిన కుటుంబ సభ్యులకి సభ్యత్వం

● అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి

**అంబర్ పేట్ జూన్ 18(నిఘాన్యూస్):** దేవస్థానం సేవ సమితి సభ్యత్వం నుండి చనిపోయిన సభ్యుడి తాలూకు కుమారుడికి సభ్యత్వం ఇవ్వడానికి అంబర్ పేట్ దేవస్థాన సేవాసమితి ముందుకు వచ్చింది. గత కొన్ని ఏళ్లుగా కొత్త సభ్యత్వం కోసం సభ్యులు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సేవా సమితిలో సభ్యత్వం ఉండి చనిపోయిన సభ్యుడి తాలుకు కుమారుడికి కొత్త మెంబర్షిప్ ఇవ్వనున్నారు. వివరాల కోసం చనిపోయిన సభ్యుల తాలుకు కుటుంబ సభ్యులు అంబర్ పేట మహంకాళి దేవాలయం వెనుక ఉన్న దేవస్థాన సేవా సమితి కార్యాలయంలో వచ్చే నెల 15వ తేదీ సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు సంప్రదించాలని సమితి ప్రతినిధులు తెలిపారు.




## విద్యార్థుల భవిష్యత్తుకు బాబు భరోసా

● పుస్తకాలు పంపిణీ చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



**చంద్రగిరి జూన్ 18(నిఘా న్యూస్):** పాకాల,చంద్రగిరి,తిరుపతి రూరల్, చిన్నగోటిగల్లు, ఎర్రావారిపాళ్యం మండలాలలో మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందజేసిన విద్యా సామాగ్రి కిట్లను స్థానిక నాయకులు,అధికారులు,ఉపాధ్యాయుల సమక్షంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా అందజేశారు. ముందుగా పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి,మాజీ ఎంపీపీ చాముండేశ్వరి,టిడిపి చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సావిత్రి,మాజీ ఎంపీటీసీ గౌతమి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు వెంటనే ఐదు పథకాలపై సంతకాలు చేసి జీవోలు విడుదల చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు అని అన్నారు. ఆయనకు ఉన్న ముందు చూపుతో విద్యారంగ అభివృద్ధి కోసం చెప్పిన మాట ప్రకారం డీఎస్సీ పై మొదటి సంతకం చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రికే చెందుతుందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు విద్యా కిట్లను పంపిణీ చేశారు. ప్రజల సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## విలేకరులను బెదిరించిన మట్టి మాఫియా

● బైండోవర్ చేసిన తాసిల్దార్

● మరోసారి జరిగితే లక్ష రూపాయల జరిమానా



**పాలేరు జూన్ 18 (నిఘా న్యూస్) :** తిరుమలాయపాలెం మండలం ముజాహిద్ పురం గ్రామం నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న వ్యక్తులపై తాసిల్దార్ బైండోవర్ కేసు నమోదు చేశారు. తిరుమలాయపాలెం మండలానికి చెందిన పత్రికా విలేకర్ అక్రమ మట్టి తరలింపు విషయం తెలుసుకొని ఫొటోస్ తీస్తుండగా ఓ ఇద్దరు వ్యక్తులు గుండెబోయిన వీరయ్య, గుండెబోయిన రమేష్ లు మట్టి తోలకాలపై ప్రశ్నించిన పత్రికా విలేకరి కొలిశెట్టి వేణును బెదిరింపులకు పాల్పడి అసభ్య పదజాలంతో దూషించడంతో తాసిల్దార్ కార్యాలయంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో అధికారులు స్పందించి వారి ఇరువురుపై బైండోవర్ కేసు నమోదు చేయడంతో పాటు మరోసారి జరుగుతే లక్ష రూపాయల జరిమానా విధిస్తామని చెప్పి కేసు నమోదు చేయడం జరిగింది.

# నేడు గాంధీభవన్‌లో రక్తదాన శిబిరం



**నాంపల్లి జూన్ 18( నిఘా న్యూస్)** యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశానుసారం ఈనెల 19 తేదీ బుధవారం రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ భవన్ లో ఉదయం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ కుమార్ పటేల్ తెలిపారు. రక్త దాన కార్యక్రమాన్ని యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తప్పకుండా గాంధీ భవన్ కు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆకారపు అరుణ్ కుమార్ పటేల్ విజ్ఞప్తి చేశారు.

# హెడ్ కానిస్టేబుల్‌కు సిపి అభినందనలు



**విశాఖపట్నం జూన్ 18 (నిఘా న్యూస్) :** విశాఖ జిల్లా పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతంలో మల్కాపురం పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న కృష్ణంరాజు, మహిళా కానిస్టేబుల్ ఎల్.భవానికి మంగళవారం సిటీ పోలీస్ కమిషనర్ రవిశంకర్ అ య్యన్నాఆర్ ప్రశంసా పత్రంతో సత్కరించారు. ఓ ఫోక్సో కేసు విషయంలో హెడ్ కానిస్టేబుల్ కృష్ణంరాజు, భవాని నిందితుడిని పట్టుకోవడంలో కోర్టు వ్యవహారాలలో చాకచక్యంగా వ్యవహరించడంతో సిటీ పోలీస్ కమిషనర్ అభినందించారు.

# ఆర్టీసీ కార్మికుల నిరసన దీక్షలు




**విశాఖపట్నం జూన్ 18 (నిఘా న్యూస్):** విశాఖ ఆర్టీసీ డిపోలో ఉద్యోగుల పరిష్కారం కోరుతూ కార్మికులు మూడు రోజులపాటు దీక్షలకు మంగళవారం శ్రీకారం చుట్టారు.దీక్షలను ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక సమస్యలతో కార్మికుల సతమతమవుతుంటే పరిష్కరించాల్సిన డిపో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు తక్షణం సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన ఉదృతం చేస్తామన్నారు.

# మాదక ద్రవ్యాల అనర్థాలపై అవగాహన




**కీసర జూన్ 18 (నిఘా న్యూస్):** మాదక ద్రవ్యాల కట్టడిలో భాగంగా కీసర పోలీసులు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విద్యార్థి దశ నుంచే యువతకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించేందుకు అవగాహన సదస్సులను చేపట్టినట్టు తెలిపారు. అందులో భాగంగానే నాగారం మున్సిపల్ పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యాంటీ డ్రగ్స్ పై సోమవారం అవగాహన కార్యక్రమాన్ని చేపడుతూ తద్వారా యువత చెడు దారిలో వెళ్లకుండా ఉండేందుకు డ్రగ్స్ వినియోగించకుండా అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. అంతరం విద్యార్థులను ఉద్దేశించి సీఐ వెంకటయ్య మాట్లాడుతూ మాదక ద్రవ్యాల కట్టడిలో విద్యార్థి దశ నుంచే యువతకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యా సంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తద్వారా యువత చెడు దారిలో వెళ్లకుండా ఉండేందుకు డ్రగ్స్ వినియోగించకుండా అవగాహన కల్పించేందుకు.. పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు,ఎస్సై బి.నాగరాజు, కీసర పిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శ్రీ లక్ష్మీ గణపతి వేదిక్ ఫౌండేషన్ చైర్మన్ ప్రముఖ జ్యోతిష్యులు చిలుకూరి శ్రీనివాసమూర్తి మంగళవారం ఉదయం మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసి ఆశీర్వదించారు. రామన్న కాలంలో తెలంగాణ రాజకీయాలలో ఈటల రాజేందర్ కీలక పాత్ర పోషించనున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

*- హైదరాబాద్ జూన్ 18 (నిఘా న్యూస్)*

# జులై 7న మాదిగల ఆత్మగౌరవ కవాతు

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ



**భువనగిరి జూన్ 17(నిఘా న్యూస్)** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ ప్రెస్ మీట్ సమావేశంలో దుబ్బ రామకృష్ణ మాదిగ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు ఎస్సీ లోని అన్ని ఉపకులాలకు జనాభా నిష్పత్తి ప్రకారంగా పంపిణీ జరగాలని అస్తిత్వ ఆత్మగౌరవ పోరాటాలకు పురుడుబోసిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆవిర్భవించి జులై 7 నాటికి మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడి నేటికీ 30 సంవత్సరాలు కావస్తుందని తెలిపారు. ఎమ్మార్పీ ఉద్యమం ఆవిర్భవించిన నాటి నుండి కేవలం మాదిగల కోసమే కాకుండా సమాజంలో అన్ని వర్గాల ప్రజా సమస్యల మీద వృద్ధులు వికలాంగులు వితంతులు పెన్షన్ల పెంపు కోసం మరియు గుండె జబ్బు చిన్నారుల ఉచిత వైద్యం కోసం చేసిన పోరాట మే ఆరోగ్యశ్రీ కార్డు రూపకల్పనకు దారిదీసిందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ చేసిన పోరాటమే సమాజంలో అన్ని వర్గాలకు మేలు కలిగిందని తెలిపారు. తమ లక్ష్యసాధనైనా ఎస్సీ వర్గీకరణకు అతి త్వరలోనే నూతనంగా కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎన్డీఏ ప్రభుత్వంలో ఎస్సీ వర్గీకరణ సాధిస్తామని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. జులై 7 నాటికి ఎమ్మార్పీ శ్రేణులు గ్రామ మండల పూర్తిస్థాయి కమిటీలను పూర్తిచేసుకుని నల్ల షర్టు బ్లాక్ పాయింట్తో డ్రెస్ కోడ్ తో జూలై 7న వరంగల్లో జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతుకు లక్షలాదిగా తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లావ్యాప్తంగా మాదిగ పల్లెలు రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామం నుండి ప్రతి మాదిగ వరంగల్ కేంద్రానికి తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సందెలు శ్రీనివాస్ మాదిగ యాకర్ నరసింహారావు మాదిగ ఇటుకల దేవేందర్ మాదిగ బాల నరసింహ మాదిగ జహంగీర్ మాదిగ పాముకుంట్ల బసవయ్య మాదిగ మాజీ సర్పంచ్ బిక్షపతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరు వరకు మెట్రో రైలు



- మెట్రో ఎండికి విన్నవించిన మెదక్ ఎంపీ
- సానుకూలంగా స్పందించిన మెట్రో ఎండి
- రఘునందన్ రావు

**పటాన్ చెరు జూన్ 18 (నిఘా న్యూస్)** పెరుగుతున్న జనాభా, ప్రజల అవసరాలకు అనుగుణంగా గత ప్రభుత్వంలో ప్రతిపాదించిన విధంగా మియాపూర్ నుండి పటాన్ చెరు వరకు మెట్రో రైలు పనులు ప్రారంభించాలని, పటాన్ చెరు నుండి సంగారెడ్డి వరకు మెట్రోను పొడిగించాలని మెదక్ ఎంపీ ఏం రఘునందన్ రావు మెట్రో ఎండిని కోరారు. హైదరాబాద్ లోని మెట్రో రైల్ కార్యాలయంలో మెట్రో రైల్ ఎండి ఎన్.వి.ఎస్ రెడ్డికి రఘునందన్ రావు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరుందిన పటాన్ చెరు నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందించడంలో మెట్రో రైలు ఏర్పాటు కీలక భూమిక పోషించనుందని తెలిపారు. గతంలో ప్రతిపాదించిన విధంగా మియాపూర్ నుండి పటాన్ చెరు వరకు డిపిఆర్ పనులను పూర్తిచేసి, త్వరితగతిన పనులను పూర్తి చేయాలని కోరారు. దీంతో పాటు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి వరకు వచ్చే దశలో మెట్రో రైలు పొడిగింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు సంబంధించి అధికారులు సానుకూలంగా స్పందించారని.. మెట్రో పేస్-2 లో భాగంగా ప్రతిపాదించిన మేరకు పటాన్ చెరు వరకు మెట్రో రైలు పొడిగింపు పనులు త్వరలోనే ప్రారంభించినట్లు వారు తెలిపారని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.



ఘట్ కేసర్ మండలం ఔషపూర్ లో పేదలకు ఇళ్ల స్థలాల కోసం జరిగిన పోరాటం సందర్భంగా సీపీఎం నేతలపై పెట్టిన కేసుకోసం రంగారెడ్డి జిల్లా కోర్టుకు హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతల యాదయ్య మండల కార్యదర్శి ఎన్ సబిత కె అలివేలు జి నాగమణి కె శోభ ఉన్నారు.


*- ఘట్కేసర్ జూన్ 18 (నిఘా న్యూస్)*

# తిరుమల వీధుల్లో ఈవో పర్యటన



**తిరుమల జూన్ 18 (నిఘా న్యూస్):** టీటీడీ ఈవోగా బాధ్యతలు తీసుకున్న శ్యామలరావు విధుల్లో తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. తిరుమల మాడవీధుల్లో ఎండలో నడిచేందుకు భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గ్రహించిన ఆయన. భక్తులకు ఉపశమనం కలిగించేలా మాడవీధుల్లో కూల్ పెయింట్ వేయించారు. ఈ నిర్ణయంపై భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# తిరుమల స్వర్ణగిరికి... వంద రోజుల్లో 12.49 కోట్ల ఆదాయం



**బీబీనగర్ జూన్ 18 (నిఘా న్యూస్) :** యాదాద్రికి సమీపంలో నిర్మించిన తిరుమల స్వర్ణగిరికి వంద రోజుల్లో రూ.12.49 కోట్ల ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ రామారావు తెలిపారు. ఆలయ ప్రతిష్ఠ జరిగిన తర్వాత నుంచి 46 లక్షలకు పైగా భక్తులు స్వర్ణగిరిశుడిని దర్శించుకున్నట్లు పేర్కొన్నారు. రోజుకు 70 వేల మంది స్వామివారి దర్శనానికి వస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో టైం స్లాట్స్ దర్శనాలు ఏర్పాటు చేస్తామన్నారు.

# ఆర్టీసీ సిబ్బందికి మంత్రి రివార్డులు



**కరీంనగర్ జూలై జూన్ 18 (నిఘా న్యూస్):** కరీంనగర్ బస్ స్టేషన్లో గర్భిణీకి కాన్పు చేసి మానవత్వం చాటుకున్న ఆర్టీసీ ఉద్యోగులను మంత్రి పొన్నం ప్రభాకర్ సన్మానించారు. కరీంనగర్ కలెక్టరేట్లో ఆర్టీసీ సిబ్బంది సైదమ్మ, లావణ్య, స్రవంతి, భవానీ, రేణుక, రజనీ కృష్ణ, అంజయ్యలను సత్కరించి, వారికి రివార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 30 నుంచి... మళ్లీ మోడీ 'మన్ కీ బాత్





**న్యూఢిల్లీ జూన్ 18 (నిఘా న్యూస్):** ప్రతి నెల ప్రసారమయ్యే ప్రధాని మోడీ 'మన్ కీ బాత్' జూన్ 30 నుంచి తిరిగి మొదలు కానున్నది. 'ఎన్నికల కారణంగా కొన్ని నెలల అంతరాయం ఏర్పడింది. ఈ నెల 30 (ఆదివారం) నుంచి మళ్లీ 'మన్ కీ బాత్' మొదలు కానున్నది" అని మోడీ 'ఎక్స్' లో పోస్ట్ పెట్టారు.మీ ఆలోచనలు, ఇన్‌పుట్‌లను పంచుకోవాలని నేను మీ అందరికీ పిలుపునిస్తున్నాను. నా ప్రభుత్వపు ఓపెన్ ఫోరమ్, నమో యాప్‌లో వ్రాయండి లేదా ఫోన్ నంబర్ 1800 11 7800 లో మీ సందేశాన్ని రికార్డ్ చేయండని మోడీ తెలిపారు.

# కర్మ ఫలం తప్పించుకోలేనిది

- డాక్టర్ మల్లు వేంకటరెడ్డి

**ఆదోని జూన్ 18 (నిఘా న్యూస్) :** మానవుడు తాను ఆచరించిన కర్మల ఫలితాల నుండి తప్పించుకొనలేడని, పుణ్యమైన, పాపమైనా మానవుడు ఏ కర్మ చేస్తాడో దాని ఫలితాన్ని పొందుతాడని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదోని మండలం విరూపాపురం గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం నందు ప్రారంభమైన ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలలో వారు ప్రారంభోపన్యాసం చేశారు. ఒక పని చేయునపుడు అది మంచిదా లేదా చెడ్డదా దాని వలన ఏవిధమైన ఫలం రాబోతుందని గ్రహించక కర్మలాచరించేవాడు తత్ఫలం అనుభవించవలసిందనే భావన మనసులో ఉంటే మానవుడు తప్పిదాలు చేయడని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రహ్లాద యాదవ్, శ్రీ వారి సేవకులు జి. సత్యనారాయణ, తితిదే ధర్మ ప్రచార మండలి సభ్యులు న్యాయకంటి భీమిరెడ్డి, సోమేశ్వర రెడ్డితో పాటు గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



# డబిల్పూర్‌లో సీతారాముల విగ్రహాలు ధ్వంసం





**మేడ్చల్ జూన్ 18(నిఘా న్యూస్)**
మేడ్చల్ మండలం డబిల్పూర్ గ్రామంలో సోమవారం గుర్తు తెలియని దుండగులు సీతారాముల విగ్రహాలను ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకొని ధ్వంసం చేసిన విగ్రహాలను పరిశీలించి ఆందోళన చేపట్టారు. విగ్రహాల ధ్వంసానికి పాల్పడిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్ నాయకులు పెద్ద ఎత్తున సీతారాముల ఆలయానికి చేరుకొని ఆందోళన చేశారు. వారు మాట్లాడుతూ విగ్రహాలు ధ్వంసం చేయడం హేయమైన చర్య అని వెంటనే వారిని గుర్తించి చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, హిందూ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**విగ్రహాల ధ్వంసం హేయమైన చర్య**

తెలంగాణ రాష్ట్రంలో వందల ఏళ్ల క్రితమే హిందూ సాంప్రదాయాలు,విశ్వాసాలు గుళ్ళపై దాడులను సమర్థంగా ఎదుర్కొని సగర్వంగా నిలిచిన మతం పట్ల విశ్వాసాల పట్ల ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టే దోరణిలో ఆలయాలు విగ్రహాల ధ్వంసం అనేది హిందూ మత సహనాన్ని పరీక్షిస్తూ చేసే కవ్వింపు చర్యలకు తప్పక గుణపాఠం చెప్పే పరిస్థితి వస్తుందని బిజెపి మేడ్చల్ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి నరేందర్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం మేడ్చల్ మండలంలోని డబిల్ పూర్ గ్రామంలో ఐదు దశాబ్దాలుగా ప్రజలు విశ్వాసంతో కొలుస్తున్న సీతారామ వీరాంజనేయ హనుమాన్ దేవాలయంలోని విగ్రహాలను దుండగులు ధ్వంసం చేసిన అంశంపై ఆయన పై విధంగా స్పందిస్తూ శాంతికి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన హిందూ గుళ్లపై ఈ విధమైన దాడులకు పాల్పడిన వారిని గుర్తించి చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని లేని యెడల హిందూ సమాజం యొక్క ఆగ్రహాన్ని చవిచూడాల్సి ఉంటుంది అని ఆయన అన్నారు.

## కిరాణా షాపుల్లో నిషేధిత గుట్కా స్వాధీనం



**నారాయణపేట జూన్18(నిఘా న్యూస్)**
నారాయణపేట జిల్లా కేంద్రంలో నారాయణపేట పోలీసులు, టాస్క్ ఫోర్స్ పోలీసులు, సంయుక్తంగా పలు కిరాణా షాపులలో దాడులు నిర్వహించి ప్రభుత్వ నిషేధిత అంబర్, జర్ద, గుట్కా ప్యాకెట్లను, పాన్ మసాలా పొగాకు జర్దా కలిపి అమ్ముతున్నందున పట్టుకోవడం జరిగింది. పట్టుబడిన వారి వివరాల ప్రకారం అశోక్ పసారి కిరాణంలో 6,44,865 రూపాయల విలువ గల గుట్కా పట్టివేత.కే. వెంకట్ రాములుకు చెందిన కృష్ణ కిరణంలో 13,090 రూ. విలువ గల గుట్కా, నజీర్ అహ్మద్ కిరాణంలో 9120 రూపాయల విలువగల గుట్కాలు, విమల్, టొబాకోను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పేట ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత అంబర్, జర్ద, గుట్కా ప్యాకెట్లను అక్రమంగా కిరాణంలో నిల్వ ఉంచి ప్రజలకు అమ్ముతున్నందున ఎస్ఐ పంచనామా అనంతరం సీఐ శివ శంకర్ ఆదేశాల మేరకు ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.



నారాయణపేట జిల్లా నూతన కలెక్టర్ శిక్తా పట్నాయక్ ని మంగళవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం ఇరువురు జిల్లాలో ఉన్న పరిస్థితుల గురించి జిల్లా కలెక్టర్ కు తెలిపారు.

- నారాయణపేట జూన్ 18 (నిఘా న్యూస్)

## మీడియాను నియంత్రించాలనుకుంటే
# పతనం తప్పదు




- వైసిపి హయాంలో జర్నలిస్టులకు అన్యాయం
- బాబు హయాంలో న్యాయం జరుగుతుందని ఆశాభావం
- ఐజేయు కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు

**శ్రీకాకుళం జూన్18 (నిఘా న్యూస్):** ఏ ప్రభుత్వమైనా గుర్తించాలి అధికార గర్వం లేదా ఆ ధోరణితో కూడిన అహంకారం మీడియాని తనకు అనుకూలంగా గాని, నిర్మూలించాలని అనుకోవడం గానీ భావించడం చారిత్రక తప్పిదం అని ఐజేయు కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు అన్నారు. సోమవారం పలాస కాశీబుగ్గ ప్రెస్ క్లబ్ ప్రాంతీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతనంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో, జర్నలిస్టుల పాత్ర, వారి సంక్షేమ పట్ల ప్రభుత్వానికి ఉన్న బాధ్యత అనే అంశాలపై ప్రధానంగా చర్చ జరిగింది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని సమావేశంలో మాట్లాడిన వక్తలందరూ చెప్పారు. సలహాదారుల పేరుతో ఆయనను మీడియాకు దూరం చేశారని విమర్శించారు. నవరత్నాల మేనిఫెస్టోలో జర్నలిస్టుకి ఇళ్ల స్థలాలు అనే అంశం చెప్పి, ఆ హామీకి వాగ్దానం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రిడేషన్ పాలసీకి సంబంధించి అనేక కమిటీ నియమించి, జర్నలిస్టులకు కనీసం న్యాయం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏమైనా జర్నలిస్టులకు జరిగితే, సంక్షేమం అనేది చంద్రబాబు ప్రభుత్వం నుండి జరిగిందని అభిప్రాయపడ్డారు. తిరిగి వచ్చినా చంద్రబాబు ప్రభుత్వంలో జర్నలిస్టులకు మరింత సంక్షేమ జరుగుతుందని ఆశాభావాన్ని వక్తలందరూ వ్యక్తం చేశారు. కొన్ని నియోజకవర్గాల్లో ప్రతీకార రాజకీయాల్లో భాగంగా జర్నలిస్టులపై దాడులు జరిగితే నడిరోడ్డుల మీదకు వచ్చి తమ నిరసన, తెలియజేస్తామని, ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈనెల 25వ తేదీన విజయవాడలో ఇదే అంశాలపై రాష్ట్ర యూనియన్ కార్యవర్గం సమావేశం ఉందని, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఐ వి సుబ్బారావు, చందు జనార్ధన్ పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి పెద్ద ఎత్తున జిల్లా నుంచి యూనియన్ నాయకులంతా హాజరు అవ్వాలని సమావేశం తీర్మానించింది.

# రాజన్న ఆలయంలో అవినీతిపరుల తిష్ట

- పదేళ్లుగా బదిలీలు లేని ఉద్యోగులు
- టెండర్లు పిలవకుండానే పనుల అప్పగింత
- పూర్తిస్థాయి విచారణ జరపాలని డిమాండ్



**వేములవాడ జూన్ 18 (నిఘా న్యూస్)**
కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ వ్యవస్థాపకులు మంచికట్ల అనిల్ కుమార్, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, వరంగల్ జోనల్ సెక్రెటరీ నెవురి రత్నాకర్, తాళ్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం వేములవాడ పట్టణంలో మీడియా సమావేశం నిర్వహించారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఆలయ ఉద్యోగులపై సిసిఆర్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర దేవాదాయ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. దీనిలో ప్రధానంగా ఆలయంలో పనిచేస్తున్న ఏఈవో గత పది సంవత్సరాలుగా బదిలీ లేకుండా విధులు నిర్వహించడం. తప్పుడు సర్టిఫికెట్స్ సృష్టించి ఏఈఓ గా పని చేస్తున్నారని తెలిపారు. ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా అవుట్సోర్సింగ్ ఉద్యోగులను నియమించారు. విజిలెన్స్ కేసులు ఉన్నవారిని ఈ ఆలయంలో కొనసాగిస్తున్నారు.వారికి పదోన్నతి ఇచ్చే విషయంలో దేవాలయంలో అక్రమాలకు అడ్డాగా మారిందని దేవాదాయ మరియు ధర్మాదాయ శాఖ వారికి సిసిఆర్ సంస్థ ప్రతినిధులు తెలిపారు.ఆలయ ఉద్యోగుల పైన లోతైన విచారణ చేపట్టాలని కోరారు. దేవాలయంలో పాలు, గోదాములు, టెండర్ ప్రక్రియలకు సంబంధించిన అంశాల పైన రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించబడటం లేదు కావున ఆలయ ఉద్యోగుల పైన సమగ్ర విచారణ జరిపి పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని సిసిఆర్ సంస్థ ప్రతినిధులు కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆలయంలో పనిచేస్తున్న ఉద్యోగులకు బదిలీలు లేక పోవడం గమనార్హం అని అన్నారు. ఇప్పటికైనా ఆలయ ఉద్యోగులపై తక్షణమే దేవదాయ కమిషనర్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ సభ్యులు నెవూరి రత్నాకర్, తాళ్లపల్లి నాగరాజు, ఈసంపల్లి సంతోష్, కొక్కు గోపాలకృష్ణ, చౌటపల్లి వెంకటేశం పాల్గొన్నారు.

## ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్



**హైదరాబాద్ జూన్ 18 (నిఘా న్యూస్):** హైదరాబాద్‌ను ప్రపంచంలో పేరొందిన నగరాల సరసన నిలబెట్టాలనేది తమ సంకల్పమని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సచివాలయంలో కుస్ వేక్ సంస్థ ఆసియా పసిఫిక్ సీఈవో మ్యాథ్యూబౌ ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ గడిచిన ఆరు నెలల్లో హైదరాబాద్లో లీజింగ్, ఆఫీస్ స్పేస్, రెసిడెన్షియల్ స్పేస్ కోసం పెరిగిన డిమాండ్ తో రియాల్టీ రంగం గణనీయమైన వృద్ధిని నమోదు చేసిందన్నారు.

## ఉప్పల్ క్రికెట్ స్టేడియం బిల్లు 1.64 కోట్లు

- పదేళ్లలో తొలిసారి 15 లక్షల చెక్కు అందజేత



**ఉప్పల్ జూన్ 18( నిఘా న్యూస్)**
హైదరాబాద్ లోని ఉప్పల్ స్టేడియం కరెంటు బిల్లు పెండింగ్ లను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ క్లియర్ చేస్తున్నది. దాదాపు పదేళ్లుగా బకాయి పడ్డ రూ.1.64 కోట్లను విడతల వారీగా చెల్లించేందుకు సిద్ధమయ్యింది. ఈ క్రమంలో ఒప్పందం ప్రకారం మొదటి విడతగా రూ.15 లక్షలను చెల్లించింది. ఈ 15 లక్షల రూపాయల చెక్కును మంగళవారం టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ కు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు జగన్మోహన్ రావు చెక్ అందజేశారు.

## విద్యార్థుల ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా..?

- తిలక్‌నగర్‌లో స్కూల్ వ్యాన్ బీభత్సం
- రెండు దుకాణాలు ధ్వంసం



**నల్లకుంట జూన్ 18(నిఘా న్యూస్)**
అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రైవేటు పాఠశాలల విద్యార్థులను తీసుకెళ్లే వాహనాలు తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయి. పాఠశాల ఊరు పేరు లేకుండా తిరుగుతున్న వాహనాలను తనిఖీ చేయని అధికారుల నిర్లక్ష్యం కారణంగా చిన్నారుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతుందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తపరిచారు. మంగళవారం ఉదయం నల్లకుంట తిలక్ నగర్ ప్రధాన రహదారిలో వేగంగా వెళుతున్న ఓ ప్రైవేట్ స్కూల్ వ్యాన్ అదుపుతప్పి పక్కనే ఉన్న దుకాణాల్లోకి దూసుకు వెళ్ళింది. ఈ ప్రమాదంలో రెండు దుకాణాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. స్కూల్ విద్యార్థులను ఎక్కించుకోవడానికి వెళ్తున్న వ్యాన్ తిలక్ నగర్ వద్దకు రాగానే అదుపుతప్పి పక్కనే ఉన్న వెల్డింగ్ షాప్, టీ స్టాల్,షాప్ లోని దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో దుకాణాల్లో ఉన్న సామాగ్రి పూర్తిగా ధ్వంసం అయింది. ఈ ఘటన జరిగిన సమయంలో వ్యాన్ లో విద్యార్థులు లేకపోవడం తో పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ నిర్లక్ష్యంగా మితిమీరిన వేగంతో వ్యాన్ ను నడపడం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులుఆరోపించారు. ఈ ప్రమాదంతో తిలక్ నగర్ ప్రధాన రహదారిపై ట్రాఫిక్ రాకపోకలు స్తంభించిపోయాయి. ఈ మేరకు సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని డ్రైవర్ అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు.

## మెట్రోలో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలి

- మెట్రో ఎండికి ఉప్పల్ ఎమ్మెల్యే విజ్ఞప్తి



**ఉప్పల్ జూన్ 18( నిఘా న్యూస్)**
మెట్రో ఎండీ ఎన్ వి ఎస్ రెడ్డిని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం బేగం పేటలోని మెట్రో భవన్ లో మెట్రో ఎండీ ఎన్ వి ఎస్ రెడ్డిని కలిసి సత్కరించారు.ఉప్పల్ నియోజకవర్గం లో నెలకొన్న పలు పలు సమస్యలను పరిష్కరించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భగా లోకల్ ఎమ్మెల్యే గా మెట్రో జాబ్స్ లో 30 శాతం లోకల్ వాళ్ళకే ఇవ్వాలని కోరడం జరిగింది. స్థానికులకు 30 శాతం కేటాయిస్తే నిరుద్యోగ సమస్య కొంత మేరకైనా తీరుతుందని వివరించారు. సానుకూలంగా స్పందించిన ఎండీ తప్పకుండా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.